VISALANDHRA VIJAYAWADA PHONE No 376

విశాలాంధ్ర

4 పేజీలు 7 నయాపైసలు రిజిస్టర్డు నెం H-208

విజయవాడ] 13-1-1964 • సోమవారం [సంపుటి 13 సంచిక 286

'విశాలాంధ్ర'
చందా వివరాలు

	ఏజంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం	28 00	30 00
ఆరు మాసాలు	14 00	15 00
మూడు మాసాలు	7 00	7 75
ఒక మాసం	2 40	2 60

శ్రీ కామరాజ్ మద్రాసు పయనం

భువనేశ్వర్ జనవరి 12

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ ఇక్కడినుంచి ప్రత్యేక విమానంలో ఈ మధ్యాహ్నం విశాఖపట్నంగుండా మద్రాస్‌కు బయలుదేరారు

ఆయనతోపాటు శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి, ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి కూడా ఉన్నారు

కలకత్తాలో ఒక్క రోజునే దుండగులపై 50 సందర్భాల్లో కాల్పులు

నగరంలో మరింత విషమ పరిస్థితి: ఉద్రిక్త ప్రాంతాల్లో 22 గంటలపాటు కర్ఫ్యూ

ప్రమాద ప్రాంతాలనుండి ప్రజల తరలింపు

కలకత్తా జనవరి 12

కలకత్తా నగరంలో నేటి వుదయంనుండి పరిస్థితి మరింత విషమించింది దోపిడీముఠాలను చెదరగొట్టటానికి పోలీసులు సైనికులు నేటి ఉదయంనుండి యాభై సందర్భాలలో కాల్పులు జరపవలసి వచ్చింది

నగరంలోని తీవ్ర పరిస్థితుల దృష్ట్యా రేపటినుండి రెండురోజుల పాటు కళాశాలలు, పాఠశాలలు మూసివేశారు.

కలకత్తాలో కొన్ని ప్రాంతాలలో రెండు గంటలు మినహా అన్ని వేళలా కర్ఫ్యూ విధించారు.

కలకత్తా నగరం ఉత్తర ప్రాంతంలో గత అర్ధరాత్రి తర్వాత కొత్తగా దోపిళ్లు, దహనాల సంఘటనలు ఎక్కువగా జరగటంతో, బెలియాఘాట్, ఎన్ టాలి, బెనియవుకూర్‌లలోని మిత్తంపోలీసుస్టేషన్ ప్రాంతాలలో నేటిఉదయ పదకొండు గంటలవుండి పోలీసు కమిషనర్ కర్ఫ్యూ విధించారు.

రేపటినుండి ఉదయం ఏడు, తొమ్మిది గంటలమధ్య మినహా మిగిలిన అన్నివేళలా కర్ఫ్యూ అమలులో ఉంటుంది. ఈ ప్రాంతాలలో యింతకుముందు వన్నెండు గంటల కర్ఫ్యూమాత్రం ఉంది.

కొత్తఉత్తరువులు వచ్చేవరకూ కాల్‌కత్తా పోలీసుస్టేషన్ ప్రాంతంలో కర్ఫ్యూ రాత్రి పదిగంటలనుండి ఉదయం 5 గంటలవరకు ఉంటుంది.

అధికారవర్గాల వార్తలు వెంటనే తెలియక పోయినప్పటికీ ఎంటాలీ, బెలియాఘాట్ ప్రాంతాలలోఅనేకవీధులలోనూ, రోడ్డుప్రక్కల దుకాణాలలోనూ దోచుకోవటం, తగులబెట్టటం జరిగినదని అధికార యంత్రాంగానికి తెలిస్తోంది.

ఆరుసార్లు పోలీసులు కాల్పులు జరపవలసి వచ్చింది. ప్రమాదాలకు గురైనవారి వివరాలు తెలియలేదు.

ఇంతవరకు ఏసంఘటనలు జరగని కళాశాల వీధి, అప్పర్‌సర్కులర్‌వీధి, గారీహాట్ ప్రాంతాలలో కూడా నేటి ఉదయం యిటువంటి సంఘటనలు జరిగినట్లు వార్తలందాయి.

నగరంలో మిగిలిన ప్రాంతాలలో చెదురు మదురుగా సంఘటనలు జరిగినట్లు వార్తలు వచ్చినప్పటికీ, ప్రధానంగా నేటి ఉదయం మంటి ఎన్‌టాలి, బెనియవుహూర్ పోలీసుస్టేషన్ ప్రాంతాలలో కొత్తగా ఉద్భవించినట్లు పోలీసు వర్గాలద్వారా తెలిసింది. ఈ ప్రాంతాలలో గూండాలు, దోపిళ్ళు, దహనాలు పెద్ద ఎత్తున చేస్తున్నట్లు, ఇందుమూలంగా నేటి ఉదయం నుండి పోలీసులు, సైనికులు యాభై సందర్భాలలో కాల్పులు జరిపినట్లు తెలుస్తోంది. ప్రమాదానికి గురైనవారి వివరాలు వెంటనే అందలేదు.

నేటి ఉదయం నుండి అల్లర్లు జరుగుతున్న ప్రాంతాల నుండి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే కార్యక్రమంలో పోలీసులు నిమగ్నమై ఉన్నారు.

ముఖ్యమంత్రి పర్యటన

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్, పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్‌తో కలసి కర్ఫ్యూ ప్రాంతాలలో నేటి ఉదయం పర్యటించారు.

తరువాత లాల్‌బజార్‌లోని కంట్రోలు రూంలో కూర్చుని, నగరంలోని పరిస్థితిని సమీక్షించారు. ఈ ఉదయంనుండి నగరంలో పరిస్థితి మరింత విషమించింది.

పాఠశాలల మూసివేత

నగరంలోని విషమ పరిస్థితులదృష్ట్యా ప్రభుత్వ కళాశాలలు, పాఠశాలలు రేపటినుండి రెండు రోజులపాటు మూసివేస్తూ విద్యాశాఖ డైరెక్టరు ప్రకటించారు

హఠాత్ చుట్టుపట్ల ప్రాంతాల్లోని పారిశ్రామిక ప్రాంతంలో గత అర్ధరాత్రివరకు ఎట్టి సంఘటనలూ జరగలేదు. కాని ముందు జాగ్రత్తల కోసం పికెటింగు ఏర్పాటుచేయబడింది. పారిశ్రామిక వ్యక్తులకు, రౌడీ మూకలను అరెస్టుచేశారు.

దక్షిణప్రాంతాలైన జాదవ్‌పూర్, బెహాలా ప్రాంతాల్లో నేటి ఉదయం దహనాలు, పోరుగు కోవటం అనేక సంఘటనలు జరిగినట్లు, నివ్వంటింపటానికి ప్రయత్నిస్తున్న గుంపుపై పోలీసులు కాల్పులు జరిపినట్లు వార్తలందాయి. ప్రమాదానికి గురైనవారి వివరాలు ఏమీ తెలియలేదు.

24 పరగణాల జిల్లాలోని దుర్గాపూర్ గ్రామంలో దోపిడీలు, గృహదహనాలు చేస్తున్న గుంపులపై కాల్పులు జరపటం వలన ఒకరు దనిపోయారు.

భారనాగ్ సబ్‌డివిజన్‌లోని ఒక గ్రామంలో నివ్వంటిపటం మూలకంగా 26 ఇండ్లు కాలిపోయాయి. బిలవీడలేకుండా ఉన్న ఆ ప్రజలను పోలీసులు సురక్షిత ప్రాంతాలకు చేర్చారు. ఈ సందర్భంలో 32 మందిని అరెస్టు చేశారు.

హుగ్లీ జిల్లాలోని సెరంపూర్ సబ్‌డివిజన్‌లో ముప్పైమంది దుండగులను అరెస్టు చేశారు.

తొలి వార్తలు

కలకత్తా, జనవరి 11

పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో, కలకత్తా లోను, తదితర ప్రాంతాలలోను జరిగిన సంఘర్షణల మూలంగా ఇంతవరకూ 60మందికి పైగా దనిపోయారని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సెన్ నేటి సాయంత్రం ఇక్కడ పత్రికా విలేకరులకు తెలియజేశారు.

గత గురువారం నుండి, యిక్కడ సంఘర్షణలు జరుగుతున్నాయి.

ఈ దనిపోయినవారిలో ముగ్గురు సాయుధ పోలీసులు కూడ ఉన్నారని ముఖ్యమంత్రి తెలియజేశారు.

24 పరగణాలజిల్లాలోని బంగాన్ సబ్‌డివిజన్‌లో కైగటా ప్రాంతంలో 5 వేల మంది ఉద్రిక్తులైన ప్రజలు నిన్న పోలీసు దళాన్ని చుట్టుముట్టి వారి తుపాకులను లాగేసుకున్నారు. తరువాత వారిలో ముగ్గురిని చంపివేశారు.

పట్టణం బజార్లలో పోలీసుదళాలు కాపలా కాస్తున్నాయని శాంతిభద్రతల పరిరక్షణకు రెండు బెటాలియన్ల పోలీసుదళాలను పంపవలసినదిగా కోరామని ముఖ్యమంత్రి చెప్పారు.

కలకత్తాలోను, హౌరాపట్టణంలోనూ, పట్టణంలోని ఇతర ప్రాంతాలలో కర్ఫ్యూ పరిస్థితి ఉన్నందువల్ల, సాయంత్రం 5 గంటల తరువాత ట్రాములను, బస్సులను ఉపసంహరించారు.

కలకత్తాలోను, చుట్టుపట్ల ప్రాంతాలలోను, కొన్ని జిల్లా కేంద్రాలలోను విద్యార్థులు హైస్కూళ్ళకు, కళాశాలకు హాజరుకాలేదు.

వారు కళాశాలల్లోనే సమావేశమై గరియా ప్రాంతంలో గత రాత్రి జరిగిన సంఘర్షణలో కాల్పులవల్ల మరణించిన తమ తోటి విద్యార్థులకు శ్రద్ధాంజలి ఘటించారు.

ఎంటాల్లీ, బెనియా స్కూల్, బెనియా మహా పోలీసు స్టేషన్ ప్రాంతాలలో నేటి

(మిగతా 8 పేజీలో)

అఖిలపక్ష కార్యాచరణ సమితి

సత్యాగ్రహ తేదీ నిర్ణయానికై 16 న సమావేశం

విజయవాడ, జనవరి 12

అఖిలపక్ష కార్యాచరణసమితి కన్వీనరు శ్రీ వై. వి. కృష్ణారావు దిగువ ప్రకటన చేస్తున్నారు:

"అదనపుశిస్తుచట్టం రద్దుకోసమూ, బంజరు భూములసత్వర పంపకంకోసమూ ఏర్పడిన అఖిలపక్షకార్యాచరణ సమితి తన నెల 16 వ తేదీ గురువారం హైదరాబాద్‌లో సమావేశం అవుతుంది. సత్యాగ్రహపోరాటంకోసం వివిధ జిల్లాలలో జరిగిన సన్నాహాలనుతన సమావేశం తర్కిస్తుంది. ఏతేదీన, ఏరూపంలోసత్యాగ్రహం ప్రారంభింపబడుతుందో ఈ సమావేశం నిర్ణయిస్తుంది. కార్యాచరణ పంథ పట్యులేగాక వివిధ జిల్లాలలోని కార్యాచరణ సంఘాల అధ్యక్షులూ, కన్వీనర్లూకూడ ఈ సమావేశానికి హాజరు కావాలనుకున్నాను.

కాంగ్రెస్ కార్యవర్గం

10 మందిని నామినేట్ చేస్తూ అధ్యక్షుని ప్రకటన

గోహతి నగర్, జనవరి 11

కాంగ్రెసు కార్యవర్గానికి అధ్యక్షుడు శ్రీ కామరాజ్ ఈ దిగువ పదిమందిని నామినేట్ చేశారు: శ్రీ యశ్వంత్ రావ్‌బహదూర్‌శాస్త్రి, మురార్జీ దేశాయి, జగ్జీవన్‌రామ్, ఎస్. కె. పాటిల్, డి. సంజీవయ్య, ఎస్. నంజప్పరెడ్డి, అతుల్యఘోష్, ఫఖరుద్దీన్ అలీ అహమ్మద్, ఎస్. నిజలింగప్ప, గుల్జారీలాల్ నందా.

ప్రధాన కార్యదర్శిగా శ్రీ జి. రాజ గోపాలన్‌ను, కోశాధికారిగా శ్రీ అతుల్యఘోష్‌ను నియమించారు.

కాంగ్రెసు అధ్యక్షునితో పాటు మొత్తం కార్యవర్గం సంఖ్య 21. అందులో 7 గురు వివిధ పదవులకే ఎన్నుకున్నారు. మిగిలినవారిని కాంగ్రెసు అధ్యక్షులు నామినేట్‌చేశారు. ఇంకా ఘుగ్గురిని నామినేట్ చేయవలసి ఉంది.

హోంమంత్రి శ్రీ నందా, అస్సాం ఆర్థిక మంత్రి ఫఖరుద్దీన్ అలీ అహ్మద్‌లు కొత్తగా కార్యవర్గానికి నామినేట్ చేయబడ్డారు.



స్వేచ్ఛాయుత సమాజంలో శాంతి ప్రజలు సమగ్రజీవనం కల్పించాలని, శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి భువనేశ్వర్‌లో "ప్రజాతంత్రం, సోషలిజం" అనే స్థానం ప్రవేశపెడుతూ అన్నారు.
(శంకర్స్‌వీక్లీ సౌజన్యంతో)

భారత కమ్యూనిస్టు పార్టీ కార్యవర్గం

సమావేశం చర్చనీయాంశాలు

న్యూఢిల్లీ, జనవరి 12

భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గం నేటినుండి యిక్కడ ప్రారంభమౌతున్నది.

ఈ సమావేశం అరు రోజులపాటు జరుగుతుంది.

సమావేశం ప్రకటనను కార్యవర్గం ఆమోదించగానే, అది పత్రికలకు విడుదల చేయబడుతుందని పార్టీ అధ్యక్షులు శ్రీ యస్. ఏ. డాంగే నిన్న తమను కలుసుకున్న పాత్రికేయులతో చెప్పారు.

ప్రస్తుత సమావేశంలో దేశ రాజకీయ పరిస్థితులపై సమీక్షతోపాటు, దరల పెరుగుదలకు వ్యతిరేకంగా దేశ వ్యాపితంగా పార్టీ తలపెట్టిన ఆందోళన, హిందూమహాసముద్రంలోనికి అమెరికా నౌకాదళ ప్రవేశం సమస్యగూడా చర్చకు రానున్నవి.

వాడకం,ఎగుమతులకు సరిపడే పంచదార

ఉత్పత్తిచేయాలని శ్రీ రాజ్‌నాడే ఉద్బోధ

మద్రాసు, జనవరి 11

దేశీయ అవసరాలకూ, విదేశాలకు ఎగుమతి చేయడానికీ సరిపడే స్థాయిలో పంచదారను ఉత్పత్తి చేయాలని. పంచదార ధరను అందుబాటులో ఉంచాలని ఆంధ్రప్రదేశ్ ఏటికొప్పాకలో నేడు జరిగిన 16 వ పంచదార ఉత్పత్తి అభివృద్ధి సమితి సమావేశంలో సమితి అధ్యక్షులు శ్రీ రాజ్‌నాడే ఉద్బోధించారు.

పంచదార పరిశ్రమను పర్తమాన సంవత్సరం అటో ఇటో తేల్చివేసే సంవత్సరమని ఆయన అన్నారు.

ఉత్పత్తిని పెంచే విషయంలో ప్రభుత్వం ఇటీవల తీసుకొన్న చర్యల అనంతరంకూడా ఈ పరిశ్రమలో నిర్ణయించుకొన్న లక్ష్యాలు నెరవేరకపోతే ఈ పరిశ్రమను మొత్తంగా పునర్వ్యవస్థీకరించే సమస్యను పరిశీలించవలసి రావచ్చని శ్రీ రాజ్‌నాడే పేర్కొన్నారు.

మూడో ప్రణాళిక అఖరునాటికి దేశంలో వాడకం నిమిత్తం 80 లక్షల టన్నుల పంచదార అవసరం కాగలదని, నాల్గవ ప్రణాళిక అఖరునాటికి ఇది దాదాపు 40 లక్షలకు చేరుకోవచ్చని ఆయన అన్నారు. అలాగే నాల్గవ ప్రణాళిక అఖరునాటికి దేశంలో వాడకం నిమిత్తం 67½ లక్షల టన్నుల పెల్లం, 4లక్షల 80 వేల టన్నుల ఖండసారి అవసరం కావచ్చని ఆయన చెప్పారు. విదేశాలకు జరిగే ఎగుమతులను కూడా లెక్కలోకి తీసుకొంటే నాల్గవ ప్రణాళిక అఖరునాటికి 18½ కోట్ల టన్నుల చెరకు అవసరం కాగలదని అందనా వేయబడిందని శ్రీ రాజ్‌నాడే తెలియజేశారు.

విదేశాలకు పంచదారను ఎగుమతిచేసి విశేషంగా విదేశీ మారక ద్రవ్యం సంపాదించడానికి దేశానికి చక్కటి అనుకూల పరిస్థితులున్నాయని, అయితే ఈ పరిశ్రమ మాత్రం ఉత్పత్తిని పెంచడానికి సుముఖంగాలేదని ఆయన అన్నారు. హేతుబద్ధ, దేశభక్తియుత వైఖరిని అవలంబించవలసిందిగా ఆయన పంచదార ఉత్పత్తి దారులకు విజ్ఞప్తి చేశారు.

ఫ్యాక్టరీలకు చెరకును అందించే విషయంలోనూ, చెరకు నాణ్యతనుపెంచే విషయంలోనూ తగుచర్యలు తీసుకోవలసిందిగా శ్రీ రాజ్‌నాడే చెరకును ఉత్పత్తిచేసే రాష్ట్రాలకు విజ్ఞప్తి చేశారు.

క్రమంగా కోలుకుంటున్నారు" అని చెప్పాడు.

శ్రీ నెహ్రూ ఆరోగ్యం గురించి అడుగుతూ పెల్లడిస్తూ, ఆయనకు స్వస్థత చేకూరాలని కుటుంబీకులు తెలియజేస్తూ దేశమంతటినుండీ, విదేశాలనుండి గూడా యింకా సందేశాలు వస్తూనే వున్నవి.

భారత దేశంలోని సోవియట్ రాయబారి నిన్ననే ఆయనకు ఒక సందేశం పంపారు.

'చైనా - బ్రిటన్ సన్నిహిత సంబంధాలు అవసరం'

బ్రిటిష్ లేబరు పార్టీ ప్రముఖుని కోరిక

హాంకాంగ్, జనవరి 11

ప్రపంచ వ్యవహారాలలో చైనా తన పాత్రను తాను నిర్వహించకపోతే కొంతని సాధించవలసిందని, అందువల్ల బ్రిటన్ చైనాతో మరింత సన్నిహిత సంబంధాలు ఏర్పాటుచేసుకోవాలని కోరుతున్నదని, బ్రిటిష్ లేబర్‌పార్టీ అధికారానికివస్తే ఏర్పడే మంత్రివర్గంలో కాబోయే కామన్వెల్త్‌లాభ కార్యదర్శి బాటమ్లే నేడిక్కడా పత్రికా విలేకరుల గోష్ఠిలో చెప్పారు.

బాటమ్లే వారంరోజులపాటు హాంకాంగ్ సందర్శించి లండన్ తిరిగి వెళ్ళబోయేముందు పత్రికావిలేకరుల గోష్ఠిలో ఈ విషయం తెలియజేశారు.

ఆయన ఇక్కడ హాంకాంగ్ ప్రభుత్వాధికారులతో చర్చలు జరిపారు.

లేబర్‌పార్టీ అధికారంలోకి రావడమే జరిగితే హాంకాంగ్ విషయంలో వ్యవహారాన్ని కడిగేస్తుందని ఆయన అన్నారు. స్థానిక వ్యవహారాలు, వైద్య, విద్యాశాఖల నిర్వహణ విషయంలో హాంకాంగ్‌కు ఎక్కువ అధికారాలు ఇవ్వాలని అనేకమంది కోరినట్లు ఆయన తెలియజేశారు.

త్వరలో చైనాకు ఫ్రెంచ్ గుర్తింపు

లండన్, జనవరి 12

నవచైనా ప్రేరణత్వ గుర్తింపుకు సన్నాహంగా ఫ్రెంచి అధ్యక్షుడు డిగాల్ తన ఉన్నతాధికారి నొకరిని త్వరలో చైనాకు పంపనున్నారనీ కన్సర్వేటివ్ పత్రిక డైలీ టెలిగ్రాఫ్ యీ రోజు వ్రాసింది.

ఫ్రెంచి మాజీ ప్రధాని పీయర్‌పాలీ ఇటీవలనే, చైనాలో పర్యటించి వచ్చిన విషయాన్ని యీ పత్రిక యీ సందర్భంలో ప్రస్తావించింది.

తుంబా కేంద్రం నుండి మూడవ రాకెట్

అంతరిక్షంలోకి పంపబడినట్లు కేంద్రం డైరెక్టర్ వెల్లడి

తిరువనంతపురం, జనవరి 12

భారత దేశంచే అంతరిక్ష పరిశోధనకై జరుగుతున్న ప్రయత్నాలలో, ఇక్కడికి సమీపంలోవున్న తుంబా కేంద్రం నుంచి నేటి ఉదయం గం. 5-55 నిముషములకు మూడవ రాకెట్ అంతరిక్షంలోకి ప్రయోగించబడిందని, తుంబా అంతరిక్ష పరిశోధన కేంద్రం డైరెక్టర్ డాక్టర్ విక్రమ్. ఎ. యస్ మూర్తి నేడిక్కడ వెల్లడించారు.

ఈ రాకెట్ ప్రయోగం ఇంతకుముందు జరిగిన ప్రయోగాల మాదిరిగానే ఉన్నదని తుంబా అణుశక్తి పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డా॥ వి. డి. శాస్‌పాల్ పేర్కొన్నారు.

రాకెట్ ప్రయోగవిధానం అధ్యయనం చేయడానికి దాదాపు రెండు నెలలు పట్టగలదని, ఇప్పటివరకు జరిగిన మూడు రాకెట్ల ప్రయోగాల పరిణామాలు దాదాపు ఆరునెలల కాలంలో సిద్ధం చేయబడగలవని ఆయన తెలియజేశారు.

తనెల 26 నుంచి అయస్కాంతపు మీటర్ల ప్రయోగాలు జరపవలసివుందని డా॥ భాభానాథ్ తెలియజేశారు. అమెరికా శాస్త్రవేత్తలంతా తుంబా కేంద్రంనుండి ఈ ప్రయోగాలు జరపబడతాయని, వాటి కవసరమైన సాధనసామగ్రి ఇంకా రావలసివున్నదని ఆయన అన్నారు.

హైదరాబాద్‌లో ప్రెస్ క్లబ్

హైదరాబాద్, జనవరి 12

ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకరు శ్రీ వి. వి. సుబ్బారెడ్డి రేపు హైదరాబాద్‌లో ప్రెస్ క్లబ్బుకు ప్రారంభోత్సవం జరుపుతారు.

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టులసంఘం ఈ క్లబ్బును నిర్వహిస్తుంది.

ప్రణాళిక మంత్రి శ్రీ చెన్నారెడ్డి సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

శ్రీ నెహ్రూ మంత్రిత్వశాఖలలో తాత్కాలిక సర్దుబాట్లు

శ్రీ నందా, శ్రీ టి. టి. కె. లకు అప్పగింత

న్యూఢిల్లీ, జనవరి 11

విదేశాంగ వ్యవహారాలు మినహా ప్రధాని నెహ్రూ నిర్వహించే మంత్రిత్వశాఖ లన్నిటికీ సంబంధించిన సమస్యలను హోంమంత్రి శ్రీ నందా చూస్తారని దీనికై తాత్కాలిక సర్దుబాట్లు జరిగాయని తెలుస్తోంది.

విదేశాంగ వ్యవహారాలకు సంబంధించిన పైళ్ళను ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి పరిశీలనకు పంపుతారు.

ప్రధాని నెహ్రూ తన ఆరోగ్యాన్ని సంపూర్ణంగా కోలుకొని తిరిగి తన కార్యక్రమాలను నిర్వహించుకునేంతవరకు ఈ తాత్కాలిక సర్దుబాటులు కొనసాగుతాయని తెలుస్తోంది.

శ్రీ నందా, శ్రీ కృష్ణమాచారి నేడు భువనేశ్వర్ నుండి రాజధానికి తిరిగి వచ్చారు.

ప్రధాని నెహ్రూ ఢిల్లీ ఆగమనం

న్యూఢిల్లీ, జనవరి 12

ప్రధాని నెహ్రూ భువనేశ్వర్‌నుండి నేడిక్కడకు విమానంలో తిరిగి వచ్చారు. ఆయనను కొనివచ్చిన విమానం 12-45 గంటలకు పాలం విమానాశ్రయానికి చేరింది. విమానాశ్రయంలో పత్రికా విలేకరులకు ప్రవేశం లేకుండా కట్టుదిట్టాలు చేశారు.

అయితే, కారులో ఎక్కి బైటకు వస్తున్న వారు మాత్రం అక్కడ చేసిన పాత్రికేయులను చూచి ఆయన తమకాలు ఆపుచేయించారు. తన రాయాచి ప్రాణ తీసుకుంటున్న పత్రికల ఫొటో గ్రాఫర్ల నుద్దేశించి, "నాకు చాలా ఉల్లాసంగా వుంది" అన్నారు.

ఆయన చిరునవ్వు ముఖంతో కళకళాగా కన్పించారు.

శ్రీ నెహ్రూవెంట ఆయనకుమార్తె శ్రీమతి ఇందిరాగాంధీకూడా ఢిల్లీ వచ్చారు.

ఢిల్లీలో పిద్దగా ఆనవంరంతం తీర్చకుండా వుండేటందుకు, శ్రీ నెహ్రూతాత నందా, వర్గంవంటి జరిగే ఉపఎన్నికలలో కమ్యూనిస్టు రృంలో పోలీసు బందోబస్తును పూర్తిగా తగ్గించివేశారు. ఆయన కారుముందు సాధారణంగావుండే పైలెట్ వాహనాన్ని గూడా యీసారి వేయ్యటం చేయలేదు.

శ్రీ నెహ్రూ వారంరోజుల క్రితం భువనేశ్వర్ కాంగ్రెసుమహాసభకు వెళ్లారు. అయితే, మహాసభ తొలిరోజునే ఆయన అస్వస్థులయిన పరిణామంగా మహాసభలో పాల్గొనలేక పోయారు.

నెహ్రూ - కామరాజ్ సమాలోచన

భువనేశ్వర్, జనవరి 12

గత ఐదు రోజులుగా అస్వస్థులుగావున్న ప్రధాని నెహ్రూ విన్న కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజ్‌తో కొద్దిసేపు మాత్రం సంస్థ నిర్మాణ వ్యవహారాల గురించి మాట్లాడారు.

కాంగ్రెస్ కార్యవర్గానికి సభ్యులను నామినేట్‌చేసేముందు శ్రీ కామరాజ్ నిన్న ఉదయం తన ప్రతిపాదనలను ప్రధానికి తెలియజేశారు.

కార్యవర్గంలో సభ్యులుగా వుండటానికి ప్రధాని సమ్మతించారు.

సమావేశానంతరం శ్రీ నెహ్రూ విశ్రాంతి తీసుకుంటున్న మందిరంనుండి బయటకు వస్తూ, శ్రీ కామరాజ్, "ఆయన ఉల్లాసంగా వున్నారు.

కమ్యూనిస్టు అభ్యర్థిగా శ్రీ మైనేని లక్ష్మణస్వామిపోటీ

కంకిపాడు ఉపఎన్నికలో

విజయవాడ, జనవరి 11

ప్రదేశ్ శాసనసభకు కంకిపాడు నియోజకవర్గంలో జరిగే ఉపఎన్నికలలో కమ్యూనిస్టు అభ్యర్థిగా పోటీచేసేందుకు శ్రీ మైనేని లక్ష్మణస్వామిని నిర్ణయించినట్లు జిల్లా కమ్యూనిస్టు సమితి ప్రకటించింది.

మైసూరు విద్యార్థుల పోరాటం

మైసూరు, జనవరి 11

నగరంలో గల కళాశాలల విద్యార్థులూ, విద్యార్థినులూ కళాశాలల్లో జీతాలు పెంచినందుకు నిరసనగా నేడొక ఊరేగింపుతీసి, అనంతరం బహిరంగసభ జరిపి రాష్ట్ర ప్రభుత్వానికి తమ అసమ్మతిని తెలియజేశారు.

స్థానిక ప్రభుత్వ వైద్య కళాశాల, ప్రభుత్వ దేశీయ వైద్యాల కళాశాలలకు సంబంధించిన విద్యార్థులు నేడు లాంఛనప్రాయంగా సమ్మె చేశారు. వారుకూడా ఊరేగింపులో పాల్గొన్నారు.

క్రాఫర్డ్ కళాశాల ఆవరణ ముందు నిరవధిక నిరాహార దీక్ష పూనిన ముగ్గురు విద్యార్థులూ ఉల్లాసంగా కన్పించారు. అయితే, మహారాణి కళాశాల యెదుట రెండు రోజులపాటు నిరాహార దీక్ష పూనిన నలుగురు విద్యార్థినులలో ఒకరు నేడు మూర్ఛిల్లి దాదాపు రెండు గంటలకు పైగా స్పృహ తప్పిపోయారు.

డిటెన్షన్ విధానానికి వ్యతిరేకంగా మదురై విద్యార్థుల సమ్మె

మదురై, జనవరి 11

పెల్లెన్‌పరీక్షలో 27 మంది విద్యార్థులను తప్పించిన కారణంగా ఇక్కడి త్యాగరాజ ఆర్ట్సు కళాశాలలో రెండవ సంవత్సరం బి. ఏ. తరగతిలో గల 180 మంది విద్యార్థులు గత రెండు రోజులుగా కళాశాలకు హాజరుకావడం మానివేశారు. కళాశాలకు హాజరుకావద్దని వారు ఇతర తరగతుల విద్యార్థులనుకూడా పురికొల్పుతున్నారు.

డిటెన్షన్ విధానాన్ని రద్దుచేయాలనీ, విద్యార్థులందరినీ పరీక్షలకు కూర్చోడానికి అనుమతించాలనీ కోరుతూ వారు సమ్మెచేస్తున్నారు.

యం. సి. సి. చే 3 వికెట్లకు 176 పరుగులు

టీ విరామ సమయానికి

మద్రాసు, జనవరి 12

భారతదేశం యం. సి. సి. లమధ్య జరుగుతున్న మొదటి క్రికెట్ టెస్టు పోటీలో నేడు మూడవరోజున యం. సి. సి. జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో, టీ విరామ సమయానికి 8 వికెట్ల నష్టానికి 176 పరుగులు చేశాడు.

డ్యారింగటన్ 30, బాలన్ 84 పరుగులతో బ్యాట్‌చేస్తున్నారు.

రంజనే, బోర్డే, దురానీలు తలాఒక వికెట్ పడగొట్టారు.

విశాలాంధ్ర
సంక్రాంతి సంచిక

సంక్రాంతి పండుగ సందర్భంగా ది 14-1-64న 'విశాలాంధ్ర' 12 పేజీలతో ప్రత్యేక సంచికగా వెలువడుతుంది. వెల. 0-13 న.పై మాత్రమే పాఠకులు,ఏజెంట్లు గమనించ ప్రార్థన.

మేనేజరు,
విశాలాంధ్ర.

పనామా ఘటనలపై భద్రతాసంఘం చర్చ

కాలువ జాతీయకరణో, అంతర్జాతీయకరణో జరగాలని పనామా డిమాండు

కాల్పులు విరమించాలని ఉభయపక్షాలకు విజ్ఞప్తి

బిరాన జనవరి 12

అమెరికా తనపై దురాక్రమణకు ఒడిగట్టిందని పనామాచేసిన ఫిర్యాదునుగురించి చర్చించేందుకు బిరాన భద్రతాసంఘం నిన్న సమావేశమయింది. పనామా కాలువప్రాంతంలో కాల్పులను వెంటనే విరమించవలసిందిగా భద్రతాసంఘ అధ్యక్షులు ఉభయపక్షాలకు విజ్ఞప్తి చేయాలని ఈ సమావేశంలో తీర్మానించారు. పనామా కాలువ జాతీయకరణో, అంతర్జాతీయకరణో జరిగినప్పుడే తమకు సంతృప్తి కలుగగలదని సమావేశంలో పనామా ప్రతినిధి బండితంగా తెలిపారు.

పనామా వెళ్ళిన అమెరికా రాష్ట్రాల సంస్థ శాంతి కమిషన్ చరిత్రలో వలితం తేలేలోగా, కాల్పులు ప్రతిగా ప్రజలే ప్రతినిధి ఈ ప్రతిపాదన చేశారు. ఇందుకు అమెరికా, పనామా ప్రతినిధు లిద్దరూ సమ్మతించారు.

ఈ మాసం వంపయాదిగా జార్జి విల్లియా ప్రతినిధి రెవాన్ కాస్ట్రిల్లా జోస్టినియానో భద్రతా సంఘానికి అధ్యక్షత వహిస్తున్నారు. అమెరికా రాష్ట్రాల సంస్థలో బొలీవియా సభ్యదేశంగాదు.

కాల్పుసంతర్భంలో భద్రతాసంఘ సమావేశం కావడం ఇదే మొదటిసారి.

ప్రజాసామాన్యంపైఅమెరికా సాయుధదాడి

"అమెరికా సాయుధబలాలు పనామా

(మిగతా 8 పేజీలో)

కాలువ జాతీయకరణో లేక అంతర్జాతీయకరణో జరగాలి

పనామాకాలువను పనామాప్రభుత్వం జాతీయం చేయమనో, లేక ఆ కాలువ అంతర్జా

(మిగతా 8 పేజీలో)

విశాలాంధ్ర

ఐక్య కార్యాచరణకు కదలండి!

ధరలు, పన్నులు తగ్గించాలి; జీతాలు, కరువుభత్యం, బోనసు పెంచాలి, బ్యాంకులు, నూనె, పంచదార పరిశ్రమలు, ఎగుమతి-దిగుమతి వ్యాపారం జాతీయం చేయాలి" మొదలగు నినాదాలు ప్రతిధ్వనిస్తూ భారత కార్మికవర్గం నిన్నా-నేడూ దేశమంతటా బొంబాయి సమావేశం పిలుపు ననుసరించి బ్రహ్మాండమైన ప్రదర్శనలు-సభలు జరుపుతోంది.

నూతన సంవత్సరాది జనవరి 1వ తేదీనుండి ఈ ఉద్యమాన్ని ప్రారంభించాలని నిశ్చయించి, అందుకు ఒక జాతీయాందోళన కమిటి నెలకొల్పబడింది. భారత దేశంలోని శ్రమజీవులకు, కార్మికులకు 1984 - నూతన సంవత్సరం విజయాలు సాధించుకుతుందనీ, సోషలిజం మూడు అడుగులు, గుత్తపెట్టుబడిదారుల, భూస్వాముల, చట్టవ్యాపారుల పగటి దోపిడీ నుండి గణనీయమైన విముక్తిని సాధించుతుందని ఆశించడం, అందుకు కృతనిశ్చయం కావడం జరిగింది

ఈనాడు మనదేశ ఆర్థిక వ్యవస్థను స్వార్థపరవర్గాలు అదుపులో ఉంచుకుని, సత్వర జాతీయాభివృద్ధికి, ప్రజల సుఖమయ జీవితానికి, ప్రజాస్వామ్యానికి తీరని అరిష్టదాయకంగా తయారయ్యాయి.

కనీస న్యాయమైన కోర్కెలను, హక్కులను సఫలం చేసుకోవాలంటే నిర్ణయాలు చేసుకొన్నంత మాత్రంచేత, ఆశించినంత మాత్రంచేత సరిపోదని తన చారిత్రికానుభవంద్వారా కార్మిక వర్గానికి తెలుసు, పరిపాలక వర్గం సోషలిజం గురించి ఎంత పెద్ద పెద్ద వాగ్దానాలు చేసినప్పటికీ, ఎంత తియ్యనిమాటలు చెప్పినప్పటికీ అందువలనా సాధ్యం కాదని తెలుసు; పరిపాలకవర్గ సద్భావంమీద ఆధారపడి అంతకంటే సాధింపలేమని తెలుసు.

అందుచేతనే శ్రమజీవులు తమ కోర్కెలసాధనకై దేశవ్యాపిత ఆందోళన సాగించాలని నిశ్చయించి, అందుకు సమీకరణ ప్రారంభించారు.

రెండాయినప్పటి ముగిసిన వెంటనే ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ త్రైపాక్షిక స్థాయీసంఘం న్యూఢిల్లీలో డిసెంబరు 27వ తేదీన సమావేశమయింది. యజమానులు, కార్మికుల ప్రతినిధులు, ప్రభుత్వ ప్రతినిధులూ ఈ స్థాయీ సంఘంలో ఉన్నారు. ఈ సభలో యజమానుల ప్రతినిధులు, ప్రభుత్వప్రతినిధులు కార్మికుల ఆందోళన, సమ్మెలు, హర్తాళ్ల పేరెత్తనట్టికి కాకగోం చేశారు.

ధరలు అదుపులోకి రానిమాట నిజమేనని వారు ఒప్పుకున్నారు; నిజజీతాలు పడి పోయాయని అంగీకరించారు; అధిక ధరల ఎల పెన్నును, జీవనవ్యయం పెరుగుదలకు తోడించాలన్న "సూత్రాన్ని" ఆమోదించారు, జీవనవ్యయ సూచి తయారుచేయడంలో "లొసుగులు" ఉన్నట్టు నమ్మశించారు. వాటిని సరిదిద్దాలనీ, అందుకు పరిహారం యివ్వాలనీకూడా అంగీకరించారు.

ఆకలాది కార్మికుల జీవికాలను దుర్భరంచేస్తున్న ఈ లోపాలు, పైపళ్ళాలు ఉన్నమాట నిజమేనని ఒకవైపున అంగీకరిస్తూనే, మరోవైపున కార్మికులు ఎట్టిప్రత్యక్షకార్యాచరణకూడదగకూడదని వీరు అంటున్నారు. సమ్మెలు చేయకూడదంటున్నారు. పైపెచ్చు ఎవరైతే గుత్తపెట్టుబడిదారులను అరికట్టలేకపోయారో, బ్యాంకులను జాతీయం చేయాలనేవారికి ఎవరైతే గడగడా వణికి పోతున్నారో, ఆహారధాన్యాల బోనస్ కర్తకులపై, చట్టవ్యాపారులపై, నిల్వవ్యాపారస్తులపై నిర్దిష్టచర్యలను ఎవరైతే తీసుకోవాలంటున్నారో-వారి సద్భావంమీద కార్మికవర్గం ఆధారపడి కూచోవాలంటున్నారు.

త్రైపాక్షిక సమావేశం చర్చల సందర్భంలో, కాము జీవనవ్యయ సూచికయారీలోనిలోపాలను సరిదిద్దుతామనీ, బోనసు సమస్యపై సత్వర నిర్ణయం తీసుకుంటామనీ, వీరు వాగ్దానాలు చేసినమాట నిజమే అంతే కాదు "సూత్రప్రాయం"గా వీరు అన్నిటికీ మందహాసాలతో తల ఊపినట్లే కనబడ్డారు.

కాని, జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్, హింద్‌మజ్దూర్ సభతో సహా కార్మికవర్గ సంస్థలన్నీ నిర్దిష్టమైన, తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండు చేశాయి. ఇకముందు ఏ ఒక వాగ్దానమైనా నమ్మటానికి వీలుగా, గతంలో చేసిన వాగ్దానాలను ఖచ్చితంగా అమలు జరిపి చూపాలని స్పష్టంగా చెప్పాయి.

ఇంకా చెప్పాలంటే, ఈ త్రైపాక్షిక సమావేశం అయిపోయిన వెంటనే జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్, జీవన వ్యయసూచితో అధికధరల ఎలపెన్నును తోడించాలని నోటీసులు యివ్వవలసిందిగా తన అనుబంధ సంఘాలన్నిటినీ ఆదేశించింది. హింద్‌మజ్దూర్ సభ, హింద్‌మజ్దూర్ పంచాయితీ, ప్రజా సోషలిస్టుపార్టీ, సోషలిస్టుపార్టీలు కూడా ధరలు, పన్నులు తగ్గించాలనీ, జాతీయకరణ కార్యక్రమం అమలు జరుపాలనీ కోరుతూ "పోరాటాలు ప్రారంభిం"చ డానికి తమ నిశ్చయాన్ని ప్రకటించాయి.

గొప్ప ఆర్థికశాస్త్ర "పాండిత్యం" కల్గిన తమపార్టీ మాజీనాయకుడు శ్రీ అశోక్ మెహతా ప్రణాళిక సంఘ ఉపాధ్యక్షుడుగా నూతన పదవి స్వీకరించిన సిమ్మట బ్యాంకుల జాతీయకరణను బాహాటంగా వ్యతిరేకించుతున్నప్పటికీ, ప్రజాసోషలిస్టుపార్టీ సామాన్య కార్యకర్తలు ప్రజల ఇబ్బందులను వెంటనే పరిష్కరించాలనీ గుత్తపెట్టుబడిదారులను అరికట్టాలనీ, మన ఆర్థిక వ్యవస్థను దోచుకుంటున్న కోటీశ్వరులపై ప్రజాస్వామిక అజమాయిషీ విధించాలనీ కోరుతూ కార్యాచరణకు సంసిద్ధతను వెలిబుచ్చుతున్నారు.

ప్రధాన నినాదాలపైన అందుకు కార్యాచరణావశ్యకతపైన ఇటు కంటే ఏకీభావం వ్యక్తమవుతున్నప్పుడు, దీనిపై సమిష్టి సంప్రదింపులు జరుపడానికి, కార్యాచరణకు తగుచర్యలు తీసుకోడానికి, కార్మిక వర్గంలో పనిచేస్తున్న ప్రజాస్వామిక, వామపక్ష నాయకుల మధ్య తగు సమాలోచనలు - సన్నాహాలు లేకపోవడం విచారకరం.

అయినప్పటికీ పరిస్థితులు పరిపక్వమైన కొలదీ, కార్మికులు కదిలి ముందుకు సాగినకొలదీ, కార్మికవర్గ శక్తులన్నీ ఐక్యకార్యాచరణ వైపు సమీకృతమై తీరుతాయని జాతీయాందోళన కమిటి ఆశిస్తోంది.

త్రైపాక్షిక సభ సందర్భంలో ప్రభుత్వానికీ, పెద్ద మనుషులైన యజమానులకు, జనవరి 1వ తేదీనుండి, దేశవ్యాపిత ఆందోళన ప్రారంభ మవుతుందని మేం స్పష్టంగా చెప్పాం. యావత్తు ట్రేడ్‌యూనియన్ ఉద్యమమూ వారిముందుంచిన సమస్యలపై ఎట్టిచర్యలు తీసుకోవడానికి తమకు వీలవుతుందో భారత కార్మిక వర్గానికి తెలియ జేయడానికి 30 రోజుల వ్యవధి ఉందని చెప్పాం.

ఫిబ్రవరి నెల బడ్జెట్ తయారయ్యే నెల. ప్రభుత్వమూ, కాంగ్రెసు పరిపాలకవర్గాలూ పేద ప్రజలపై పన్నుల భారాన్ని తగ్గించడానికి, గుత్తపెట్టుబడిదారుల లాభాలపై పరిమితి విధించడానికి నిర్ణయిస్తారో లేక స్వార్థపరవర్గాల పొడిదోషనేవడి క్రమజీవుల నవాలునే ఎదుర్కొంటారో నిర్ణయించుకొనే నెల; అవరణలో వారి ప్రజాస్వామ్యం - సోషలిజం విమిటో మాపించాల్సిన నెల. బడ్జెట్‌కోసం దగ్గరపడుతుందానే పరిపాలక వర్గాలు చస్తున్న ఈ విషయం తేల్చుకొనుగాక!

ఈ కారణాలచేత అన్ని ట్రేడ్‌యూనియన్‌లు, అన్నిప్రజాసంస్థలు తమ తమ కోర్కెలపై యజమానులకు, అందుకు సంబంధించిన వారికి లాంఛనంగా నోటీసు ఇవ్వాలని అఖిల భారత ఆందోళన కమిటీ కోరుతోంది. ఎక్కడికక్కడ ఇదే రకమైన కోర్కెలుగల కార్యాచరణసమితులని రూపొందించి అన్ని ట్రేడ్‌యూనియన్ సంస్థలతో సంప్రదింపులు జరపాలనీ, ఐక్య కార్యాచరణ సంఘాలను ఏర్పరచడానికి పూనుకోవాలని కమిటి కోరుతోంది. విజయం సాధించడానికి, గుత్తపెట్టుబడిదారుల, కొరి తాపే దారుల ఎత్తుగడలను ఓడించడానికి మనం కార్యాచరణలో ఐక్యతకొరకు పాటుపడాలి.

రోజు రోజుకు దుర్భరమైపోతున్న తమ జీవిత పరిస్థితులవలన, అనేక ప్రాంతాలలో, అనేక ఫ్యాక్టరీలలో యజమానులు కార్మికుల కనీస కోర్కెలను అంగీకరించక తుండా ఫీత్కరించు తున్నందువలన గత్యంతరం లేక ఇప్పటికప్పుడే సమ్మెపోరాటాలు సాగుతున్నాయి. ప్రభుత్వమూ, యజమానులూ ట్రేడ్ యూనియన్ల ప్రధాన కోర్కెల విషయంలో ఒప్పందానికి రానిపక్షంలో, అన్ని ట్రేడ్ యూనియన్లూ ఐక్యంగా చెల్లదించిన ఈ కోర్కెలను తిరస్కరించే పక్షంలో దేశవ్యాపితంగా సమ్మె జరపడంకోసం కార్మికులు ఎదురు చూస్తున్నారు. ఆ జనరల్ సమ్మెలో భాగంగా తమ ఫ్యాక్టరీలో, లేక తమ పరిశ్రమలో ఆరంభించదలచిన పోరాటాన్నికూడా వీనంచేయాలని చూస్తున్నారు.

అందుచేత అన్ని శక్తులూ కార్యాచరణకై ఐక్యం కావాలి. చేసిన వాగ్దానాలనూ, యావత్తు దేశం ఆమోదించిన సూత్రాలనూ అమలు జరపడం ఒక్కటే, నేడు కాము కోరుతున్నామని ఐక్యకంఠంతో తెలుపడానికి. అందుకు దేశవ్యాపిత చర్య తీసుకోడానికి అందరూ చేతులు కలపాలి. నేడు దేశంలో గుత్తపెట్టుబడిదారులు, అభివృద్ధి నిరోధక శక్తులు ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించేలా విజృంభించకుండా అరికట్టడానికి, ప్రజల సుఖమయ జీవితాన్ని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోడానికి ఐక్య కార్యాచరణకై అందరూ కదిలిరావాలి.

— యస్. ఎ. డాంగే,

కాశ్మీర్‌లో హిందూ-ముస్లిం ఐక్యత కనువిప్పుకావాలి

మౌలానా సయ్యద్ మసూదీ హితవు

శ్రీనగర్, జనవరి 11

మహమ్మద్ ప్రవక్త పవిత్ర శిరోజం అదృశ్యమైన నిమ్మట కాశ్మీర్‌లో హిందూ-ముస్లిం ప్రజలు ఐక్యతనుఎలా నిలబెట్టగలిగారో గుర్తించి,దానినుంచి తూర్పు పాకిస్తాన్, పశ్చిమ బెంగాల్ ప్రజలు గుణపాఠం నేర్చుకోవాలని నేషనల్ కాన్ఫరెన్స్ మాజీ ప్రధాన కార్యదర్శీ, కార్యాచరణ కమిటీ ప్రముఖసభ్యుడూ అయిన మౌలానా సయ్యద్ మసూదీ నేడిక్కడ హజ్రత్ బాల్ మసీదువద్ద జరిగిన బహిరంగ సభలో హితవు చెప్పారు.

ప్రవక్త పవిత్ర శిరోజం అదృశ్యమైన పిదప ఈ కార్యాచరణ కమిటీ ఏర్పాటు చేయబడింది.

మహమ్మద్ ప్రవక్త అవశేషమైన ఈ పవిత్ర శిరోజం అదృశ్యం కావడంతో మొదట తూర్పుపాకిస్తాన్‌లోనూ, ఆటుపిమ్మట పశ్చిమ బెంగాల్‌లో ప్రజ్వలించిన మతకల్లోలాలను శ్రీ మసూదీ ఖండించారు.

కేరళ రైతునాయకుల నిరసన కార్యక్రమ విరమణ

కొత్త భూసంబంధాల చట్టానికి ప్రతిఘటన

న్యూఢిల్లీ, జనవరి 12

శేఖరశాస్త్రి శాసనసభ యిటీవల ఆమోదించిన కొత్త భూసంబంధాల చట్టాన్ని రాష్ట్రపతి ఆమోదించరాదంటూ రాష్ట్రంలోని వివిధ రైతునంఘాల గవర్నర్ భవనంముందు తల పెట్టిన నిరసన కార్యక్రమం నిలిపివేశారు.

అఖిలభారత కిసాన్‌సభ అధ్యక్షులు శ్రీ ఏ. కె. గోపాలన్ నిన్న యిక్కడ యీ విషయాన్ని ప్రకటించారు.

రాష్ట్రపతి ఆమోదంపొందడంతో శాసనసభ ఆమోదించిన యీ బిల్లు యిక శాసనరూపం పొందినందువల్ల, శేఖర రైతాంగం దీనిని యిక అమలు జరగకుండా అడ్డుకొనేవిధంగా ఆందోళన చేయగలదని ఆయన అన్నారు.

శేఖర కర్షక నియమ సంరక్షణ సమితి అధ్యక్షుడూ యీనెల 6వ తేదీ నుండి ముగ్గురు రైతు నాయకులు నిరసనవ్రతం ప్రారంభించాలని ఖంతకుముందు నిర్ణయం జరిగింది.

రాష్ట్రశాసనసభ ప్రతిపక్ష నాయకులు శ్రీ ఇ. యం. ఎస్. నంబూద్రిపాద్, ఈ కొత్త చట్టం రైతాంగాన్ని చాలా పెద్ద దెబ్బతీస్తుందనీ, కౌలుదార్ల బేదఖలీలను నిరోధించే అంశంగానీ, సరసమైన కౌలురేట్లను నిర్ణయించే నిబంధనగానీ ఈ చట్టంలో లేదని అన్నారు.

ఈ సందర్భంలో యేర్పాటయిన బహిరంగ సభ ఆమోదించిన తీర్మానంలో ఈ చట్టాన్ని 'భూస్వామ్య' అనుకూలచట్టమని నిరసించారు.

సంగీత - నాటక సమితుల గుర్తింపు

వివరాలు తెలుపాలని ప్రభుత్వ ప్రకటన

హైదరాబాద్, జనవరి 11

రిజిస్టరు అయిన సంగీత - నాటక సభలనూ, అసోసియేషన్లనూ అనుబంధ సంస్థలనూ గుర్తించి, ఆమోదం తెలుపవలసిందిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీకి అధికారం ఇచ్చింది. ఆదిశగా గుర్తించబడిన సంస్థలకు ఆంధ్రప్రదేశ్ వినోదపు పన్నుచట్టం క్రింద వినోదపు పన్ను ఇచ్చుకోవడంకూడా ప్రభుత్వం అవకాశం కలిగిస్తాంది.

ఈ విషయాన్ని ప్రభుత్వం ఒక ప్రెస్ నోట్‌లో తెలియజరచింది. సంగీత నాటక అకాడమీవారు ఆంధ్రప్రదేశ్‌లోని రిజిస్టరయిన సంగీత నాటక సభలూ, సమితులూ అన్నింటినీ గుర్తించి, ప్రభుత్వానికి తెలియజరచే అవకాశం కలిగించేటందుకు జనవరి 31 లోపున అకాడమీకి తమ వివరాలన్నింటినీ తెలియపరచాలన్నారు. దాంతో గుర్తింపు కోరుతూ దిగువ వివరాలు తెలుపాలని ప్రభుత్వం తెలియ చేస్తూంది.

1. సభ సమితులపేరు (2) రిజిస్ట్రేషను నంబరు (3) ఎప్పుడు స్థాపించబడింది? (4) గడచిన మూడేళ్లలో అది సాగించిన కార్యకలాపాలు, (5) కార్యనిర్వాహక సభ్యుల పేర్లు. (6) సభ నియమాలూ నిబంధనల ప్రతి ఒకటి.

అంతర్జాతీయ వివాదాలకు శాంతియుత పరిష్కారం

కృశ్చేవ్ సందేశానికి రస్క్ సమాధానం

న్యూయార్క్, జనవరి 12

అంతర్జాతీయ వివాదాల పరిష్కారానికి శాంతియుత పద్ధతులకు మాత్రమే చేబట్టాలని కాము చేస్తున్న ప్రతిపాదనకు అనుగుణంగా సోవియట్ యూనియన్ వ్యవహరించాలనీ, ఐ.రా. సభ ద్వారా శాంతిసాధన యంత్రాంగాన్ని యేర్పాటు చేసేటందుకు తమతో సహకరించాలనీ, అమెరికా విదేశాంగ కార్యదర్శి డీన్‌రస్క్ యీవారం సోవియట్ యూనియన్‌కు విజ్ఞప్తి చేశారు.

సోవియట్ ప్రధాని నూతన సంవత్సర సందేశంపై అమెరికా ప్రభుత్వ వర్గాలనుండి వెలువడిన తొలి అధికార వ్యాఖ్య ఇదే.

కొలంబియా విశ్వ విద్యాలయం అధ్యక్షుడు డాగ్ హామర్షెల్డు స్మారకోపన్యాసాల సందర్భంగా ఆయన గ్రాసిన యీ ఉపన్యాసాన్ని చదివారు.

పనామా ప్రాంత సంక్షోభం కలతంగా రస్క్ న్యూయార్క్‌లోనే వుండిపోయారు.

జీతాల విషయంలో కలక్టరు నిర్ణయంవెంటనే అమలుకావాలి

రాజేంద్రనగర్ వ్యవసాయ క్షేత్ర కార్మికుల డిమాండు

హైదరాబాద్, జనవరి 11

ఆంధ్రప్రదేశ్ పారమ్ పనివారి సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. ఎ. బాల్‌రెడ్డి ఈ విధంగా ప్రకటిస్తున్నారు.

హైదరాబాద్ జిల్లా కలెక్టరు నిర్ణయించిన మేరకు తమకు జీతాలను ఇవ్వవలసిందిగా 1983 నుంచీ రాజేంద్రనగర్ వ్యవసాయ క్షేత్రానికి చెందిన 500 మంది పనివారు కోరుతున్నారు కాని ప్రభుత్వం ఏమీ సమాధానం ఇవ్వకపోవడంచేత నిన్న (జనవరి 10 వ తేదీన) ఒకరోజు సమ్మె చేశారు. పారమ్ పనివారాలోజున పెద్దపూర్తిగింపుకూడజరిపారు.

నిన్న సాయంకాలం సంస్థ అధికారులు ఒకవక్రతంలో వ్యవసాయాశాఖ డైరెక్టరు తమ సర్కులర్ మునించుకొనిరాగానే ఈ సమస్యను పరిష్కరించగలరని తెలిపారు.

ఈ విషయంలో ఇకోధికంగా ఆలస్యం తగదనీ, కలక్టరు నిర్ణయించిన జీతాలకు వెంటనే ఆమోదంతెలిపి అమలు జరపాలనీ, ఆలస్యం అనవసర ఎదిస్థితులను కలిగిస్తాయనీ శ్రీ బాల్‌రెడ్డి తన ప్రకటనలో తెలిపారు.

త్రిపురలోనికి పాకిస్తానీయుల అక్రమ ప్రవేశం

అగర్తలా, జనవరి 11

త్రిపురకు చెందిన బెరోనియా సబ్‌డివిజన్‌లోని పురాన్‌రాజ్‌బారీ పోలీసుస్టేషను గస్తీలో వున్న భారత భూభాగంలోకి కొందరు పాకిస్తానీ పౌరులు ప్రవేశించి పరిహద్దు గస్తీ దళంమీద దీశంలు 11 న కాల్పులు జరిపిన విషయం సాధికారికంగా ఇక్కడ ప్రకటించబడింది.

ఆ పాకిస్తానీయులు భారత భూభాగంలోని చెట్లను కొట్టివేస్తుండగా గస్తీదళం నిరోధించింది, దానిపై వారు భూతుకాయువాలతో ఎదుర్కొన్నారనీ, గస్తీదళం ఎట్టకేలకు వారిని పాకిస్తాన్‌లోకి నెట్టివేయ గలిగిందని ప్రకటన తెలుపుతూంది. ఇరుప్రక్కలా జన నష్టం ఏమీ జరగలేదు

రయిందా? (రిజిస్ట్రేషను సర్టిఫికేట్ యొక్క ట్రూకాపీ వంపాలి) (3) ఎప్పుడు స్థాపించబడింది? (4) గడచిన మూడేళ్లలో అది సాగించిన కార్యకలాపాలు, (5) కార్యనిర్వాహక సభ్యుల పేర్లు. (6) సభ నియమాలూ నిబంధనల ప్రతి ఒకటి.

శ్రద్ధాంజలి

బాల్యంనుండి భారత స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని, పన్నెండేండ్లు భారత కమ్యూనిస్టుపార్టీకి పౌరాణ్యం వహించి, భారత రాజకీయ రంగంలో ప్రముఖపాత్రను నిర్వహించిన శ్రీ అజయకుమార్ ఘోష్ నిర్యాణం చెంది నేటికి రెండు సంవత్సరాలయింది.

శ్రీ అజయ్ 1909 ఫిబ్రవరి 20వ తేదీన కాన్పూరులో జన్మించారు. చిన్నతనంలోనే విప్లవ పంథా చేబట్టారు. 1929 - 30 మధ్య మాతృదేశ విముక్తి కోసమూ, సేచ్ఛా స్వాతంత్ర్యాల కోసమూ,హిందూస్తాన్ సోషలిస్టు రిపబ్లికన్ ఆర్మీలో చేరి పనిచేశారు.రెండో లాహోర్ కుట్ర కేసులో అమరవీరుడు భగత్‌సింగుతో పాటు ముద్దాయిగా ఉండి, కఠోర కారాగార శిక్ష అనుభవించారు. జైలునుండి విడుదలయిన తరువాత కాన్పూరులో కార్మిక వర్గాన్ని సంఘటిత పర్చడానికి తీవ్ర కృషి చేశారు.

1931 లో కమ్యూనిస్టుపార్టీలో చేరారు. ఆతర్వాత రెండు సంవత్సరాలకే, అనగా 1933 లో పార్టీ కేంద్రకమిటీకి ఎన్నికయ్యారు. 1936 లో పొలిట్‌బ్యూరో సభ్యు లయ్యారు. తదాది కమ్యూనిస్టుపార్టీలో ప్రధానసాయకులుగా వుంటూ, 1951 లో పార్టీ ప్రధాన కార్యదర్శియై 1962 జనవరి 13 న మృత్యువాతపడేవరకూ ఈఉన్నత పదవిలోనే ఉన్నారు.

పార్టీ క్లిష్ట పరిస్థితుల్ని ఎదుర్కొన్న ప్రతి సందర్భంలోనూ ఆయన ఉత్తేజ కరమయిన నాయకత్వం వహించారు. ఆయన పౌరాణ్యం కింద కమ్యూనిస్టు పార్టీ అనేక ప్రతిబంధకాలను అధిగమిస్తూ, భారత దేశంలో ఒకపెద్ద రాజకీయ శక్తిగా అభివృద్ధి చెందింది. కార్మిక వర్గానికి, అభ్యుదయ శక్తులకూ అగ్ర శ్రేణిలో నిలబడి అనేక విజయాలు సాధించింది.సునిశిత రాజకీయ నేతృత్వంద్వారా పార్టీ ఐక్యతను కాపాడటంలోనూ, బలోపేతం చేయడంలోనూ శ్రీ అజయ్ ప్రదర్శించిన ప్రజ్ఞా ప్రావీణ్యాలు చిరస్మరణీయాలు.

కమ్యూనిస్టు ఉద్యమ విధానాలను రూపొందించడంలో సముచిత పాత్ర నిర్వర్తించి, ఇటు భారతకమ్యూనిస్టు ఉద్యమంలోను, అటు అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలోను శ్రీ అజయ్ గౌరవప్రదమైన సుస్థిర స్థానం సంపాదించుకున్నారు.

భారత ప్రజల సుఖమయమైన జీవితం సాధించాలన్న మహాసంకల్పంతో సోషలిస్టు సమాజ స్థాపనకు జీవితమంతా అర్పించి, కార్మికవర్గానికి అత్యంతప్రేమ పాత్రుడైన శ్రీ అజయ్‌ఘోష్ అశయాలను ఈ నాడు సంస్మరిద్దాం.

ఉత్తమదేశభక్తుడైన అజయ్‌మహామాన్విత జీవితాన్ని స్ఫురణకు తెచ్చుకొని ఐక్యతకోసం, మంచోన్నత దీక్షకోసం కృషి చేయడానికి శపథం చేద్దాం.

బోనస్ కమిషన్ ఏకగ్రీవ నివేదిక

ఈ నెల 20వ తేదీన ప్రభుత్వానికి సమర్పణ

న్యూఢిల్లీ, జనవరి 10

డిసెంబర్ 30-31 తేదీలలో బొంబాయిలో సమావేశమైన బోనస్ కమిషన్ తన నివేదికను తుదిగా రూపొందించింది. ప్రయివేటు రంగ యజమానుల ప్రతినిధులకు కొన్ని అత్యంతరాలున్నా యీ నివేదిక యేకగ్రీవంగానే రూపొందించినట్లు తెలుస్తున్నది

ఈనెల 18 వ తేదీన యీ నివేదికపై సంతకాలు జరగుతాయి. 20 వ తేదీన కేంద్ర ప్రభుత్వానికి సమర్పించుతారు.

కమిషన్ 'జాతీయ బోనస్ ప్రమాణాన్ని' ఆమోదించింది. ఇందుకు ఆయా పరిశ్రమల లాభనష్టాలతో నిమిత్తం వుండదు ప్రతికార్మికునికి అతని సంవత్సరాదాయంలో (మూల వేతనం, అధికధరల అలవెన్సులతో సహా, 4 శాతం బోనస్ యిస్తారు. అయితే, లాభాలు సంపాదించిన పరిశ్రమలలో మాత్రం ఇందుకు 20 శాతం గరిష్ట పరిమితి విధించారు.

ఇంతవరకూ బోనస్‌చెల్లింపుల విషయంలో అమల్లో వుంటూ వచ్చిన లేబర్ అప్పిలేట్ ట్రిబ్యునల్ సూత్రాన్ని కమిషన్ నిరాకరించింది. మొత్తం లాభాలలో పరిశ్రమ పునరావాస నిధులను ముందుగా మినహాయించాలనే పూర్వపు పద్ధతిని కమిషన్ విడిచిపెట్టింది. మొత్తం లాభాలలోనుండి అరుగుదల నిధిని, పన్నులక్రిందఅయ్యే వ్యయాన్నీ చెల్లింపబడిన మూలధనంపై ప్రతిపలంగా 7 శాతం, వర్కింగ్ క్యాపిటల్‌గావాడే మూలధనంపై 4 శాతం వ్యయాన్ని మాత్రమే ముందుగా మినహాయించుతారు. మిగిలిన మొత్తాన్ని నికరలాభంగా పరిగణించి కార్మికులకు, పరిశ్రమ యాజమాన్యాలకు మధ్య 60 40 దామాషాన పంపిణీ చేయాల్సి వుంటుంది.

కనీస బోనస్ సూత్రం

పరిశ్రమల లాభ నష్టాలతో నిమిత్తం లేకుండానూ, అవ్యవస్థితంగావున్నపరిశ్రమలలో సైతం, కనీస బోనస్ వర్తించే యీ పద్ధతిని కార్మికోద్యమానికి ఒక గణనీయ విజయంగా భావిస్తున్నారు.

ఈ సిఫార్సులు, ప్రభుత్వరంగంలోని పరిశ్రమలకు గూడా వర్తించుతాయి.

ఏకగ్రీవంగా చేసిన ఈ కమిషన్‌సిఫార్సును కేంద్ర ప్రభుత్వం ఆమోదించ నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

వాయల్పాడు నుంచి శ్రీ తిమ్మారెడ్డి పోటీ

హైదరాబాద్, జనవరి 12

ఇటీవల వరకూ ఆంధ్రప్రదేశ్ గ్రామ పంచాయితీ పరిశ్రమల బోర్డు అధ్యక్షులుగా వుండిన శ్రీ పి. తిమ్మారెడ్డి కాంగ్రెసు అభ్యర్థిగా వాయల్పాడు నియోజకవర్గం ఉప ఎన్నికలలో పోటీ చేస్తున్నారు.

జాన్సన్ సందేశం 'ఇజ్వెస్తియా'లో ప్రచురణ

మాస్కో, జనవరి 12

అమెరికా అధ్యక్షుడు లిండన్ జాన్సన్ అమెరికన్‌కాంగ్రెసుకు యీ వారం ఇచ్చిన సందేశం పూర్తిపాఠాన్ని సోవియట్‌ప్రభుత్వ అధికారపత్రిక ఇజ్వెస్తియా నిన్న సాయంత్రం ప్రకటించింది.

విశాఖ రేవులో నావికులకు హాస్టల్

కేంద్ర మంత్రి వెల్లడి

మద్రాసు, జనవరి 12

వివిధ ప్రాంతాలలోని ఓడ రేవులలోనూ నావికులకోసం హాస్టళ్లను క్లబ్బులను ఏర్పాటు చేయడానికి నిర్ణయించామని, యిందుకోసం అయ్యే వ్యయాన్ని కేంద్ర ప్రభుత్వమే భరిందాలని సూత్రప్రాయంగా నిర్ణయమైందని, నౌకాశాఖ కేంద్ర మంత్రి శ్రీ రాజ బహదుర్ నిన్న యిక్కడ నావికుల సంక్షేమబోర్డు సమావేశంలో వెల్లడించారు.

విశాఖపట్టణంలో ఒక హాస్టల్‌ను, క్లబ్బును నిర్మించడానికి నిర్ణయమైందనీ, యిందుకోసం రేవు నిర్వహణాధికారులతో సంప్రతించి అనువైన స్థలం పేకరించవలసివుంటుందని ఆయన చెప్పారు

మద్రాసు, విశాఖరేవుల్లో నావికులకు సరైన వైద్య సదుపాయాలు కల్పించవలసిందిగా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలను అభ్యర్థించామని గూడా ఆయన చెప్పారు.

నావికుల సంక్షేమంకోసం 30 లక్షల 50 వేల రూపాయలు తృతీయ ప్రణాళికలో కేటాయించవలసివుందనీ, యీ సొమ్మును విశాఖ, కొచ్చిన్, బొంబాయి, కలకత్తా, మద్రాసు మొదలైన రేవుల్లో నావికులకు వివిధ సౌకర్యాలు కల్పించడానికి వెచ్చిస్తామని ఆయన అన్నారు.

ఆభరణాలపై యువతి హత్య

హైదరాబాద్, జనవరి 12

కలకత్తామా నమీపంలో జనవరి 10 వ తేదీన అహ్మదున్నిసాబేగం అనే 22 ఏళ్ళ యువతి తన యింటనే హత్యచేయబడింది. అమెత్తగులాం యాజ్దాని రాత్రి పొద్దుపోయి యింటికి వచ్చేసరికి భార్య హత్యచేయబడి వుండడం చూశాడు. అనెవంటి ముందటపడిన వెండి బంగారు నగలు లేవు

వివేకానంద శతజయంతి

మద్రాసు, జనవరి 11

వివేకానందుని బోధనలు సర్వమత పారమార్థాలని అన్నామలై విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు శ్రీ సి. పి. రామస్వామిఅయ్యరు, వివిధ మత మహాసభ ప్రారంభోత్సవంలో అన్నారు. ఇక్కడ రామకృష్ణమఠంలో జరుగుతున్న వివేకానంద శతజయంత్యుత్సవాల సందర్భంగా ఈ మహాసభ జరుగుతోంది.

ఒసాకా (జపాన్) లోని రామకృష్ణ వివేకానంద అకాడమీ అధ్యక్షుడు నిషిన్ ఉచిగాకి ప్రసంగిస్తూ, తన కర్మయోగ బోధనలద్వారా వివేకానందుడు జపాను ప్రజల నిత్యజీవితాన్ని ప్రభావితం చేశాడన్నారు.

స్విట్జర్లండువాసి డాక్టరు మేరీయా బుర్కీ వివేకానందుని బోధనలు పాశ్చాత్య వికోలనా ధోరణులకు అధ్యాత్మికరూపంఇచ్చా యన్నారు.

హోలీపుడ్‌లోని వేదాంత కేంద్రం అధిపతి స్వామి ప్రభవానందజీ ప్రసంగిస్తూ, దైవభావనను అత్యానుభవంద్వారాపొందడమే నిమతాన్నయిన అర్థం చేసుకోడానికి కీలకం అవుతుందన్నారు.

ప్రమాదకరంగా తయారైన పొగత్రాగుడు

అమెరికా నిపుణుల కమిటీ హెచ్చరిక

వాషింగ్టన్, జనవరి 11

అమెరికాలో పొగత్రాగుడు ఆరోగ్యానికి మిక్కిలి హానికరంగా తయారయిందని, దీని నిరోధానికై యుక్తమయిన తక్షణ శిక్షకో వలసివుంటుందని పొగత్రాగుడు వల్ల కలిగే నష్టాన్ని పరిశీలించడానికై నియమించబడ్డ నిపుణుల ప్రత్యేక కమిటీ అభిప్రాయం ప్రకటించింది.

అమెరికా సర్జన్ జనరల్ డా॥ లూథర్ యల్. టెర్రీ ఈ కమిటీని నియమించారు.

సిగరెట్ల పొగ పీల్చడంద్వారా ఏర్పడే కొన్ని ప్రత్యేకమైన వ్యాధులవల్ల తగినంత సంఖ్యలో మరణాలు సంభవించడమేగాక, మొత్తంపై మరణాల రేటు పెరుగుతున్నదని ఈ కమిటీ తన నివేదికలో తెలియజేసింది.

సిగరెట్లతో పోల్చినప్పుడు చుట్టపొగవల్ల ఏమాత్రం అపాయం లేదని కనుగొనబడినట్లు కూడా ఈ కమిటీ తెలియ జేసింది.

సిగరెట్ల పొగ పీల్చడం వల్ల పుపుసాల ఊపిరితిత్తులలో పుట్టుకురావ్యాధికి అవకాశం ఉన్నదని, ఇతర అంశాలతోపాటు సిగరెట్ల పొగ పీల్చడం వల్లనే ఈ వ్యాధి రావడానికి ఎక్కువ అవకాశా లున్నాయని ఈ కమిటీ అభిప్రాయం వెలిబుచ్చింది. అమెరికాలో జరిగే మరణాలలో రక్తప్రసారపువ్యాధి ప్రధాన కారణంగా ఉన్నదని, సిగరెట్లు పీల్చేవారిలో మరణాలరేటు 70 శాత

పాంతం-పరిశ్రమ ప్రాతిపదికపై బోనస్

బొంబాయి జౌళి కార్మికుల డిమాండు

బొంబాయి, జనవరి 12

బొంబాయి ప్రాంతం జౌళిపరిశ్రమ కంతటికీ ఒకే ప్రదేశంలో బోనస్ యివ్వాలనీ, బోనస్ నిష్పత్తియానిని పరిశ్రమలనూ, ప్రాంతాన్నీ ప్రాతిపదికగా తీసుకోవాలని గత నెల 31 వ తేదీన బొంబాయి గిర్నీ కాంగ్రెస్ యూనియన్ బోనస్ కమిషన్‌కు నివేదించింది.

స్థానికంగావున్న 26 మిల్లులకు చెందిన 75,000మంది జౌళికార్మికులు యిదేకోరుతున్నారని ఆ మెమొరాండంలో పేర్కొన్నారు.

ప్రాంతీయంగా గూ, పరిశ్రమవారీగానూ బోనస్ చెల్లింపుజరుగనందువల్లనే, ఈ సమస్యపై బొంబాయి నగరంలో గత 12 సంవత్సరాలలోనూ పారిశ్రామిక కలతీవ్రంగా కుంటుపడుతూవుందని వారి మెమొరాండంలో తెలియజేశారు.

1948 కి పూర్వం యీ నగరంలో బోనస్ చెల్లింపు ఈ ప్రాతిపదికపైనే జరిగేదని కూడా ఈ మెమొరాండంలో పేర్కొనబడింది. తదుపరి అప్పీలేట్ ట్రిబ్యునల్ బోనస్ ఫార్ములా రాపడంతో తంతంత్రత కారుమారైంది.

నగర కార్మికులు పెద్ద హడావిడిగా వెళ్ళి, యీ మెమొరాండాన్ని బోనస్ కమిషన్ సభ్యులకు అందించారు. కమిషన్ తరపున అధ్యక్షులు శ్రీ యం. ఆర్. మెహర్, శ్రీ ఎస్. వి. జాంగే యీ మెమొరాండాన్ని తీసుకున్నారు.

హోంమంత్రి కలకత్తా పయనం నేడే

న్యూఢిల్లీ, జనవరి 12

కలకత్తాలోనూ, చుట్టుపట్ల ప్రాంతాలలోనూ జేరిపడిన అనారక వరిస్థితి గురించి స్థానిక అధికారులతో ముఖత సంధానించేందుకు కేంద్ర హోం మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా ఈ రోజే విమానంలో బయలుదేరి కలకత్తా వెళ్తున్నారు.

ఇంఫాల్-మణిపూర్ రోడ్డు పంతెన ధ్వంసం

నాగా తిరుగుబాటుదారులచే

ఇంఫాల్, జనవరి 12

ఇంఫాల్ నగరాన్ని, మణిపూర్ ప్రాంతంతో కలిపే రోడ్డుపైన వున్న కారోంగ్ వంతెనను నాగా తిరుగుబాటుదారులు నిన్నరాత్రి పైన మైట్లు పెట్టి పేల్చివేశారు.

మణిపూర్ నగరానికి యీ వంతెన వున్న ప్రదేశం 40 మైళ్ళ దూరాన వుంది.

ఈ రోడ్డుపై రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి.

ఈ నమూనారం జేరిన వెంటనే ఇంఫాల్ నుంచి సాయుధ పోలీసులయుడేకి వెళ్ళారు.

కాకినాడ బరన్ ఫౌండ్రి కార్మికులకు ఇంక్రిమెంట్లు

ఇవ్వాలని లేబరు కోర్టు తీర్పు

హైదరాబాద్, జనవరి 12

కాకినాడలోని శ్రీ కృష్ణా బరన్ ఫౌండ్రీ కార్మికులకు, యజమానులకుమధ్య ఇంక్రిమెంట్ల విషయంలో వచ్చిన తగాదాలో, కార్మికులకు యజమానులు ఇంక్రిమెంటులు యివ్వాలని లేబర్ కోర్టు తీర్పునిచ్చింది.

75 రూపాయల లోపు జీతం తీసుకునే కార్మికులకు అయిదు రూపాయలు, 75 రూపాయలనుండి నూరు రూపాయలదాకా తీసుకునేవారికి కొమ్మిది రూపాయలు, వందరూపాయలుపైన జీతం తీసుకునే వారందరికీ 12 రూపాయలు యింక్రిమెంటు యివ్వాలని ఆ తీర్పులో తెలియజేశారు.

సర్కారుల స్వర్ణకారుల పునరావాసానికి బృహత్ పథకం

రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం జారీ

న్యూఢిల్లీ, జనవరి 11

స్వర్ణకారుల పునరావాసానికి సంబంధించిన బృహత్ పథకాన్ని అమలు జరప వలసినదిగా కోరుతూ కేంద్ర ప్రభుత్వం ఆ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వాలన్నింటికీ పంపించింది.

బంగారు కంట్రోలు ఉత్తర్వు విధించడానికి పూర్వం 1963 జనవరి 10 వ తేదీకి ముందు ఒక సంవత్సరం పుండి బంగారు ఆభరణాలు చేసు కోవడమే వృత్తిగా గలిగి, యివ్వాడా వృత్తిలేని స్వర్ణకారులందరికీ ఈ పథకంక్రింద పునరావాస సహాయం లభిస్తుంది.

బంగారు కంట్రోలు ఉత్తర్వుల మూలంగా వృత్తి పోయిన స్వర్ణకారులకు, ప్రభుత్వోద్యోగాలు సంపాదించుకునేందుకు వీలుగా అవసరమైనచోట్ల తమో పరిమితిని, విద్యార్హతలను సడలిస్తారు.

వ్యవసాయంలో స్థిరపడదలచుకొన్న స్వర్ణకారులకు ప్రభుత్వ ఆయోగ, వ్యవసాయశాఖ సమ్మతిమీద భూపంతి కల్పించడం చేస్తారు.

గృహపరిశ్రమలను స్థాపించుకొనడానికి, ఉత్పత్తికి సంబంధించిన ఇతర వృత్తులను స్వీకరించడానికి, పారిశ్రామిక మంత్రివర్గం, రూపొందించిన పథకం ప్రకారం పరిశ్రమల సహాయ దళానికి అను గుణంగా అప్పులు వగైరాలు ఇస్తారు.

ఇతర ఉత్పత్తి సంస్థలలోను, వ్యాపారం లోను ప్రవేశించడానికి వీలుగా వీరి పునరావాసానికి సహాయం చేస్తారు.

స్వర్ణకారుల పునరావాసం విషయంలో వివిధప్రాంతాలకు రూపొందించవలసినదిగా కేంద్రప్రభుత్వం రాష్ట్రప్రభుత్వాలను కోరింది. దీనికిగాను ఈ సంవత్సరం మార్చి 31వ తేదీలోపల స్వర్ణకారుల నుండి దరఖాస్తులను కోరవలసినదిగా కూడా కేంద్రం రాష్ట్రాలను అడిగింది.

దీనితోపాటుగా స్వర్ణకారుల పిల్లలకుకూడా ఇతర వెనుకబడిన తరగతుల పిల్లలకు కల్పించే విద్యాసౌకర్యాలను కల్పిస్తారు. ఈ విద్యాసౌకర్యాన్ని స్వర్ణకారులుగా గుర్తింపబడిన వారి పిల్లలకు ఇతర బంగారు వ్యాపారస్థులవద్ద బంగారు పని చేసే ఉద్యోగుల పిల్లలకు కూడా కల్పిస్తారు.

స్వర్ణకార వృత్తిని విరమించేందుకు వీలుగా 35 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న స్వర్ణకారులకు, వారి పిల్లలకు కూడా నాంకేతిక శిక్షణ జరిపడానికి అవకాశాలు కల్పిస్తారు.

మధ్య ప్రదేశ్‌లో రోడ్డు రవాణా జాతీయం

మూడేండ్లలో జరుగుతుందని ముఖ్యమంత్రి ప్రకటన

రాయపూర్, జనవరి 11

మధ్య ప్రదేశ్ రాష్ట్రంలో మూడు సంవత్సరాల కాలంలో బస్సులను జాతీయం చేసేందుకు వీలుగా వచ్చే కానున సభా బడ్జెట్ సమావేశంలో బిల్లు ప్రవేశ పెట్టడం జరుగుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ డి. పి. మిశ్రా నేడిక్కడ చెప్పారు.

రోడ్డురవాణాను మూడేండ్లలోపల జాతీయం చేసేందుకు కార్యక్రమాన్ని తయారుచేయడం జరిగిందని, ప్రస్తుతం దీనిని రాష్ట్రప్రభుత్వ ఆర్థిక, అభివృద్ధిప్రణాళిక కాలం పరిశీలిస్తున్నాయని శ్రీ మిశ్రా పత్రికా సమావేశంలో తెలియజేశారు.

రోడ్డు రవాణాను జాతీయం చేయడంలో ప్రభుత్వం విపరీతమైన జాప్యం చేస్తున్నదనే విమర్శకు సమాధానం చెబుతూ మూడు సంవత్సరాలకాలంలోనే దీనిని జాతీయం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించిందని ఆయన అన్నారు.

వెల్ఫేర్ ఆఫీసర్ల ఉద్యోగ నిబంధనలు

హైదరాబాద్, జనవరి 11

లేబర్ కమిషనర్ ఒప్పుదల లేకుండా, ఆయన కారణాలు పేర్కొనకుండా వెల్ఫేర్ ఆఫీసర్లను రివర్టు చేయడంగాని, పదవులనుంచి తొలగించడం గాని జరగదని ఆంధ్రప్రదేశ్ 1950 ఫ్యాక్టరీ నిబంధనలను ఆంధ్ర ప్రభుత్వం సవరిస్తూ ప్రకటించింది.

"అభిశంసితదండప్ప వెల్ఫేర్ ఆఫీసరుకు ఇంక్రిమెంట్లు నిలపడంగాని ఎపిఫియస్టీలర్ తగ్గించడంగాని, నష్టాన్ని చేయడం, బదిలీ చేయడం, ఉద్యోగంనుంచి సస్పెండ్ చేయడం, ఉద్యోగంనుంచి తొలగించడంగాని లేబర్ కమిషనర్ ముందుగానే ఒప్పుకోంటే తప్ప యజమానులు చేయరాదని నీబంధన"- అని ఆ ప్రకటన తెలుపుతుంది.

మద్రాసు నగరంలో జీవనవ్యయం పెరుగుదల

మద్రాసు, జనవరి 11

మద్రాసు పట్టణంలో జీవన వ్యయ ప్రమాణం గత సంవత్సరం డిసెంబరు నెలలో బాగా పెరిగిపోయింది. మొట్ట మొదటిసారిగా 503 పాయింట్లకు పెరిగింది.

గత నవంబరునెలలో జీవనవ్యయ ప్రమాణ సూచీ 494 పాయింట్లు ఉంది. డిసెంబరు నెలలో 14 పాయింట్లు పెరిగింది.

1962 డిసెంబరులో 488 పాయింట్లు ఉంది.

పంజాబ్ ముఖ్యమంత్రికి దాస్ కమిషన్ ఆదేశం

'అఫిడవిట్ల'లో పేర్కొన్న పత్రాలన్నింటినీ తనిఖీ చేయడానికి సమర్పించవలసిందిగా

న్యూఢిల్లీ, జనవరి 11

పంజాబు ముఖ్యమంత్రి కైరాన్ అవినీతి వ్యవహారాల విషయంపై దర్యాప్తు చేస్తున్న దాస్ కమిషన్‌కు, కైరాన్ తరపున సమర్పించబడిన 102 అఫిడవిట్లపై నిర్ణయం సాగించడానికి, ఈ అఫిడవిట్లలో పేర్కొన్న పత్రాలను, వైళ్ళను అన్నింటిని తనకు సమర్పించ వలసినదిగా శ్రీ దాస్ కమిషన్ కైరాన్‌ను అడిగించింది.

తన స్వంత అక్కౌంటు పుస్తకాలు యేవైనా ఉన్నట్లయితే వాటిని కూడా సమర్పించవలసినదిగా శ్రీ దాస్ కైరాన్‌ను కోరారు.

ఈ అఫిడవిట్లలో పేర్కొన్న పత్రాలను, మొత్తంగా పరిశీలించాలా లేక దీనికి సంబంధించిన కొన్నిభాగాలను మాత్రమే పరిశీలించాలా అన్న విషయంమీద ఉభయ పక్షాల వాదనలను విన్నతరువాత దాస్ కమిషన్ పై విధంగా ఆదేశం జారీచేసింది.

ఈ పరిశీలన ఈ నెల 14 వ తేదీనుండి ప్రారంభమై 31 వ తేదీకి ముగుస్తుంది. ఈ సమయంలో ఢిల్లీలోని కమిషన్ కార్యాలయంలో ఈ తనిఖీ కార్యక్రమం జరుగుతుందని శ్రీ దాస్ తెలియజేశారు.

ఈ 103 అఫిడవిట్లలో పొందుపరచిన, పంజాబ్ ప్రభుత్వానికి సంబంధించిన పత్రాలను వైళ్ళను, అలానే ఇతర ప్రభుత్వాలవైళ్ళను కూడా ఈ సందర్భంలో కమిషన్‌ముందు కాలాల ముందు జరుగుతున్నది. కాలేజి కాలాన పున్నది.

కాలాలలోను, హైస్కూళ్ళలోను కమ్మె చేస్తున్న విద్యార్థులు నేడు హాజరైనంపుల జరిపారు. జరిహరంగనుక జరిగింది.

ప్రభుత్వం తమ కోరికలను ఆమోదించే తరుణ ఏస్సస్థల తొడుగు కొనగూడదని కాలాల విద్యార్థులు నిర్ణయించి తున్నారు.

పాక్ సైనిక కేంద్రీకరణ

త్రిపుర సరిహద్దులో

అగర్తలా, జనవరి 11

త్రిపుర రాష్ట్రంలోని నజీరాయ్ సబ్ డివిజన్‌లోని పెన్నాపీ జిలాయా ముఖద్వారంవద్ద వివాద ప్రాంతానికి ఎదురుగా ఉన్న ప్రదేశంలో పాకిస్తాన్ సైనిక దళాలు భారీయెత్తున కేంద్రీకరించబడుతున్నాయని నేడిక్కడికి అందిన సమాచారంబట్టి తెలుస్తూ వుంది.

ఈ వివాద ప్రాంతంలో పాక్ సైనికులు ఎడతెగకుండా గస్తీ తిరుగుతున్నారనీ, భారతీయులకు చెందిన భూములను పాకిస్తానీయులకు నుంచి పెరుతున్నారనీ ఈ వార్తలు తెలియ జేస్తున్నాయి.

ఈ విషయమై, త్రిపుర జిల్లా మేజిస్ట్రేటు, తూర్పుపాకిస్తాన్‌లోని చిటగాంగ్‌కొండప్రాంతం హైకమిషనర్ మధ్య సమావేశం జరగాలని త్రిపుర ప్రభుత్వం చేసిన విజ్ఞప్తికి తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వంనుండి ఇంతవరకూ ఎట్టి సమాధానమూ రాలేదు.

పనామాకు శాంతి కమిషన్ ఆగమనం

పనామా సిటీ, జనవరి 11

పనామా కాల్వ ప్రాంతంలో తలెత్తిన సంక్షోభాన్ని పరిష్కరించేందుకు అలుముకుంటున్న సత్యులతో కూడిన అమెరికా రాష్ట్రాల సంస్థ శాంతి కమిషన్ నేడిక్కడకు వచ్చింది.

పనామా అధ్యక్షుడు బోర్డా డియాజిక వారు కలుసుకుంటారు.

మరణశిక్ష రద్దుకు రాష్ట్రాల వ్యతిరేకత

న్యూఢిల్లీ, జనవరి 11

మరణ శిక్షను రద్దుచేయటానికి పెక్కురాష్ట్రాలు వ్యతిరేకించినట్లు నిశ్చయంగా తెలుస్తోంది.

మరణశిక్షను రద్దుచేయాలని కేంద్ర ప్రభుత్వం భావించి, అందు కనుగుణంగా పీనల్ కోడ్‌ను సవరించి, ముసాయిదా మూడ్నెలు క్రిత్రాలు అభిప్రాయంకొరకు పంపించింది. తంపాలనిగాని, దండనలనే ఉద్దేశంతో మానభంగం చేయటువంటి వాటిల్లో మినహా మిగిలినవాటి విషయంలో మరణశిక్ష రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వ ఉద్దేశం.

ఇంతవరకు తమ అభిప్రాయాలను పంపిన పదిరాష్ట్రాలు, మరణశిక్షను రద్దుచేయటానికి ఉద్దేశించిన పీనల్‌కోడ్ సవరణబిల్లు వ్యతిరేక తను తెలియజేశాయి.

Automotive For Sale

1962 Willys Zeep in perfect condition. Owner used. Offers around Rs. 150,00/- will be considered. For full particulars contact:

DELUX AGENCIES,
Phone: 2, Guntur

కలకత్తా పరిస్థితి

(1 వ పేజీ తరువాయి)

సాయంత్రం 6 గంటల నుండి రేపు ఉదయం 6 గంటలవరకు కర్ఫ్యూ విధిస్తూ కలకత్తా పోలీసు కమిషనర్ ఉత్తర్వులు జారీచేశారు.

నగర మధ్యప్రాంతంలోని టార్ టోలా పోలీసు స్టేషన్ ప్రాంతం అంతటిలోను నేటి రాత్రి 10 గంటలనుండి రేపటి ఉదయం ఐదు గంటలవరకూ కర్ఫ్యూ విధించారు.

నేటి మధ్యాహ్నం ఐదిగంటలనుండి శాంతి భద్రతలను కాపాడడానికి సైన్యంనగరంలోని కీలకస్థానాల్లో కావలా కాస్తూంది.

హౌరాజిల్లాలో అనేక స్థలాల్లో రాత్రి ఎనిమిదిగంటలనుండి ఉదయం 5-30 గంటల వరకు కర్ఫ్యూవిధిస్తూ హౌరాజిల్లా మేజిస్ట్రేటు నేటి సాయంత్రం ప్రకటించారు.

హౌరా, బల్లీ, జగత్దాల్, శంకరైల్ మొత్తం మునిసిపల్ ప్రాంతాలు, సిస్పోరు, బల్లీ మొదలైన మునిసిపాలిటీప్రాంతాలు కానివాటితోనూ యీ ఉత్తరువు అమలులో ఉంటుంది.

రేపటినుండి యీ ప్రాంతాలలో సాయంత్రం 6 గంటలనుండి ఉదయం 5-30 గంటలవరకు కర్ఫ్యూఉత్తరువులు అమలులో ఉంటాయి.

హౌరా రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫారంప్రాంతం దానికి కుడివైపుల నున్న ప్రాంతంతో యీ ఉత్తరువు అమలుజరుగుతుంది.

అయిదుగురు అంతకు మించిన జనం కూడుకుండా నిషేధించిన 144వ సెక్షన్ కూడా యీ ప్రాంతాలలో అమలులో ఉంటుంది. ఊరేగింపులు, సభలు కూడా జరపకూడదు.

24 పరగణాలజిల్లాలో కొద్దివెడుకు ప్రాంతాలలో మినహా పరిస్థితి తగినంతగా మెరుగైందని జిల్లా అధికారుల ద్వారా తెలిసింది.

చెదురు మదురుగా సంఘటనలు జరిగాయి. కాపీ పోలీసు కాల్పులు మాత్రం జరగలేదు.

నాదియాజిల్లాలోని కెహట్టా, పరీక్షిపూర్ పోలీసుస్టేషన్ ప్రాంతాలలో చీకటి పడినప్పటి నుంది తెల్లవారే వరకు నేడు కర్ఫ్యూవిధించారు.

తూర్పుపాకిస్తాన్‌లో ఇటీవల జరిగినప్రాంతాల నుండి కాందిశీకులు రైలులో కలకత్తారావటం ప్రారంభించారు. ఇంతవరకు సుమారు వెయ్యి మందికిపైగా ఉంటారని అంచనా చేస్తున్నారు. ఇందులో కొలినడకను వచ్చినవారు చేరలేదు.

అమ్జరెడ్డు ఏరియాలో దోపిడీ జరిగినట్లు, శేరబ్ ఏరియాలో అగ్నిమావక దళంపై దుండగులు కాల్పులు జరపగా, పోలీసులు తిరిగి కాల్పులు జరపారని, మటియర్ ప్రాంతంలోని గుంజాటాగన్ వద్ద పోలీసులు కాల్పులు జరిపారనీ, యీ కాల్పుల మూలంగా ఒకరు గాయపడ్డారనీ, వివేకానంద శతజయంతి ప్రదర్శనకాల ఇండియాకు దుండగులు నిప్పుపెట్టారనీ కలకత్తా ఏరియాలో దుకాణాన్ని దోపిడీ చేస్తున్న గుంపును చెదరగొట్టడానికి పోలీసులు ఆకస్మాల్లు కాల్పారనీ బెంగాల్ ప్రభుత్వం నేటిరాత్రి విడుదల చేసిన పత్రికా ప్రకటలో తెలియజేసింది.

బెలియాఘాట్, ఎస్‌టాలి బెలియఘట్టా, కాలతల్లా, కరయా, అప్జరెడ్డు ప్రాంతాలలో దోపిళ్ళు, దహనాలు, కొట్లాటలు జరిగినట్లు వార్తలు వచ్చాయనీ, అయితే సమయాల్లో పోలీసులు కాల్పులు జరపలేదనివచ్చింది. 36 రౌండ్లు కాల్పులయినవు ప్రయోగించారనీ, అనేక చోటలో గృహ దహనాలు జరిగినట్లు, అగ్నిమావక దళాలు నేటి తెల్లవారుజాము వరకు మంటల నార్పుతున్నట్లుకూడా ఆ ప్రకటనలో తెలియ జేశారు.

కాలతల్లా ప్రాంతంలో ఒక ఇంటిలో ఒక తుపాకి, ద్రావకపు సీసాలు, కొన్ని తుపాకి గుండ్లు పట్టుకున్నారు.

కల్లోల ప్రాంతాలలో పోలీసు, మిలిటరీ దళాలు సంచారం చేస్తూనే ఉన్నాయి.

పారిశ్రామిక ప్రాంతంలో చాలా కొద్ది దెబ్బలాటల సంఘటనలు జరిగినట్లు వార్తలు వచ్చాయి.

గైహాట్ ప్రాంతంలో సంచారం చేస్తున్న ఏడు సభ్యుల పోలీసు దళంపై, గృహదహనాలు చేస్తున్న పెద్ద గుంపుకు ఎదుర్కొన్నప్పుడు, గుంపులోనివారు పోలీసులపై తుపాకులు కాల్చారు. కాల్పుల మూలకంగా హెడ్ కాన్‌స్టేబుల్, యిద్దరు పోలీసులు, దనిపోయారు. పోలీసుల పద్ద ఆయుధాలను కూడా లాక్కున్నారు. తరువాత పోలీసులు సాంఘిక వ్యతిరేక శక్తులకు వ్యతిరేకంగా తీవ్రచర్యలు తీసుకున్నారు.

హౌరా ప్రాంతంలో కత్తిపోట్ల సంఘటనలు గత రాత్రి నాలుగు జరిగాయి. ఇందు మూలకంగా ముగ్గురు దనిపోయారు. గాయపడ్డ ఒకనిని ఆస్పత్రిలో చేర్చారు. హుగ్లీజిల్లాలోని సెరంపోర్‌లో రెండు మిలాల మధ్య జరిగిన కొట్లాటలో అయిదుగురు తనిపోయినట్లు, నలుగురు గాయపడ్డట్ల వార్తలు తగ్గాయి. బర్దవాన్ ప్రాంతంలో మూడుచిన్న దెబ్బలాటలు, దహనాలు జరిగినట్లు, సీల్దా రైల్వే సెక్షన్ పరిధి రైల్వేస్టేషన్లలో కత్తులతో దాడులు నాలుగు జరిగినట్లు కూడా వార్తలందాయి.

24 పరగణాల జిల్లాలో చెదురు ప్రాంతాలలో కొద్దిపాటి సంఘటనలు మినహా మొత్తం మీద పరిస్థితి మెరుగైంది. నాదియా ప్రాంతంలో పరిస్థితి శాంతంగా ఉంది.

వర్షపు బెంగాలు పోలీసు ప్రాంతంలో యీ రోజున రెండు వందలమందికిపైగా అరెస్టు చేశారు.

అర్ధరాత్రిపరకు పరిస్థితిపై ప్రభుత్వంచేసిన ప్రకటనలో అంతా యీ వివరాలు ఉన్నాయి.

రాత్రి కొమ్మిది గంటల తరువాత అప్జరెడ్డు ఏరియా దోపిడీ అరికట్టటానికి పోలీసులు కాల్పులు జరిపారు. ఈ సందర్భంలో అనేక మందిని అరెస్టు చేశారు.

కొత్త తుంగ్రా రోడ్డువద్ద గుంపులుపోటుకు నిప్పు పెట్టటానికి ప్రయత్నిస్తూ ఉండగా పోలీసులు, సైనికులు మూడు సందర్భాలలో కాల్పులు జరిపారు. ఎన్నిందు మందిని అరెస్టు చేశారు.

కర్ఫ్యూ విధించిన ప్రాంతాలలో పరిస్థితి అదుపులోఉంది. మొత్తముమీద పరిస్థితి మెరుగైంది.

బక్షి ఖండన

తూర్పుపాకిస్తాన్‌లో జరుగుతున్న మత కలహాలను కాశ్మీరు జాతీయ సమావేశ అధ్యక్షులు శ్రీ బక్షి గులాం మహమ్మద్ నేడు ఖండించారు.

జాతీయ మహాసభ సమావేశంలో శ్రీ బక్షి ప్రసంగిస్తూ, ఈ సంఘటనలు చాలా విచారకరమైనవన్నారు.

హజరత్‌బల్ మసీదునుండి పవిత్ర శరీరం పోయినప్పుడు కాశ్మీరు ప్రజలు చూపించిన దేశభక్తిని, ఐకమత్యాన్ని కొనియాడారు.

పవిత్ర శరీరం తిరిగి లభ్యం కావటానికి కృషిచేసిన కేంద్ర పరిశోధక సంస్థకు కృతజ్ఞత తెలియజేశారు.

పాకిస్తాన్ ఆందోళన

కలకత్తాలో జరుగుతున్న అల్లర్లపట్ల తమ తీవ్ర ఆందోళనను పాకిస్తాన్ ప్రభుత్వం భారత ప్రభుత్వానికి తెలియ జేసింది.

కరాచీలోని భారత హైకమిషనర్ శ్రీ జి. పార్థసారథిని పాకిస్తాన్ విదేశ కార్యాలయానికి పిలిపించి యీ విషయాన్ని తెలియజేసినట్లు అసోసియేటెడ్ వార్తాసంస్థ తెలియజేసింది.

మైనారిటీ వ్యవహార మహమ్మదీయులు శాంతితోనూ, భద్రతతోనూ జీవించటానికి ప్రశాంత పరిస్థితులు నెలకొల్పటానికి తగిన చర్యలు భారతప్రభుత్వం తీసుకుంటుందని పాకిస్తాన్ ప్రభుత్వం ఆశిస్తున్నదని భారత ప్రతినిధికి చెప్పినట్లుకూడా ఆ వార్తాసంస్థ తెలియజేసింది.

ఢాకా పౌరాతికేయుల విజ్ఞప్తి

పాకిస్తాన్‌లోను, భారతదేశంలోను శాంతి, సత్యతలు నెలకొల్పాలని కోరుతూ ఢాకాలోని పత్రికా సంపాదకులు, తూర్పు పాకిస్తాన్ పాత్రికేయుల సంఘ అధ్యక్ష, కార్యదర్శులు నేడు విజ్ఞప్తి చేశారు.

పరిహద్దు అవతల జరిగిన చర్యలు కెక్కు ఒప్పుకుంటూనే, అది దురాక్రమణ కాదని అరిరై స్టీవెన్సన్ చేసిన వాదన "వింతగా" ఉందని రాజకీయ పరిశీలకులు పలువురు వివరించారు.

ఇంకా కొనసాగుతున్న ఘర్షణలు

పనామా, జనవరి 12

పనామా కాలువ ముఖద్వారంవద్ద ఒక దీవిపైనున్న కొలాన్ నగరంలోకి ఉన్న ఒకే ఒక్కమార్గాన్ని అమెరికా సైనికులు మూసివేశారు. ఇందుకు నిరసనగా అక్కడి ప్రజలు ప్రదర్శనలు జరిపారు. అమెరికావారు పెట్టిన ఆంక్షలను తొలగించడానికి ప్రయత్నిస్తున్నారు. వీరికి, అమెరికా సైనికులకూ సంఘర్షణలు కొనసాగుతూ ఉన్నాయి.

నిన్నను కొలాన్‌లో ప్రదర్శకులపై అమెరికా సాయుధ పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు. ప్రదర్శకులు ఒక శవయాత్రను తగులబెట్టడానికి ప్రయత్నించారనీ, అందుకు అమెరికా సైనికులు అలాచేశారనీ అంటున్నారు.

కొలాన్‌లోని టెలివిజన్ నిన్న తగులబడిపోయిందని పనామా నగరానికి వార్త అందాయి.

గాయపడిన అమెరికన్ల సంఖ్య

వాషింగ్టన్, జనవరి 11

పనామా సంక్షుభిత ప్రాంతాల్లో గాయపడిన అమెరికన్ల సంఖ్య 82 అని, అమెరికా రక్షణశాఖ ఇక్కడ లెక్కతేల్చింది. దనిపోయినవారు ముగ్గురే అని అన్నారు. 49 మంది గాయపడ్డారని మొదటిలెక్క.

మరొక ముగ్గురు అమెరికన్లు కూడా తనిపోయారని పనామాలో అనుకుంటున్నారు.

పనామా అధ్యక్షునితో సంప్రతింపులకు ప్రత్యేకంగావంపిన తన ప్రతినిధి ఫాపస్‌మాన్‌కి అమెరికా అధ్యక్షుడు జాన్సన్ ఈ నేల కొత్త ఆదేశాలను ఏంపారని నేను వాషింగ్టన్‌లో ఒక ప్రకటన వెలువరించింది. ఆ ప్రతినిధి ఈనేల రాత్రి పనామా అధ్యక్షుడు రోబెర్టో షియారిని మరొకసారి కలుసుకోగానికి ప్రయత్నిస్తారట. ఫాపస్‌మాన్ సమగ్రమైన నివేదికను ఒకదానిని అప్పుడే పంపారు.

లాతితిల్లా ప్రాంతసరిహద్దు రేఖపై పాకిస్తాన్‌తో చర్చలు

విఫలమైనట్లు భారత విదేశాంగ శాఖ ప్రతినిధి వెల్లడి

న్యూఢిల్లీ, జనవరి 10

లాతితిల్లా చుమదాకి ప్రాంతంలో భారత దేశం, పాకిస్తాన్ మధ్య సరిహద్దు రేఖను నిర్ణయించే విషయమై భారత పాకిస్తాన్ దేశాల సర్వేయర్స్ జనరల్స్ మధ్య జరుగుతున్న చర్చలు విఫలమయ్యాయి.

ఢాకాలో గతనెలలో ప్రారంభమైన ఈ చర్చలు గత డిసెంబర్ 31 న ఇక్కడ కొనసాగించబడ్డాయి. పాకిస్తాన్ సర్వేయర్ జనరల్, ఆయన ప్రతినిధివర్గంలో ఇరువైపులా ఈ సమావేశంలో జరిగిన తీర్మానాలను నమోదు చేయడానికికూడా అంగీకరించక నేడు లాహోర్‌కు తిరిగి వెళ్ళిపోయారు.

కాక్‌క్లిప్ అవార్డు ప్రకారం ఈ ప్రాంతంలో నిర్ణయించబడిన సరిహద్దు రేఖకు సంబంధించిన రికార్డులను ఇతర సాక్ష్యాధారాలను భారత ప్రతినిధివర్గం చర్చల సందర్భంగా సమర్పించిందని. అయితే భారత ప్రతినిధి వర్గం వెల్లడించిన అంశాలను తర్కించడానికి మాటగా, తమ ప్రభుత్వం నిర్ధారించిన పరిస్థితిని భారత దేశం యథాతథంగా అమోదించాలని పాక్ సర్వేయర్ జనరల్ సూచించారనీ భారత విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకరు నేడిక్కడ తెలియజేశారు.

భారత, పాకిస్తాన్‌ల తరపున సంయుక్త సర్వేక్షణం నివాద ప్రాంతానికి ప్రత్యక్ష వలిసిన నిమిత్తం వెళ్ళాలని భారత ప్రతినిధి వర్గం సూచించగా, పాకిస్తాన్ ప్రతినిధి వర్గం తన సూచనను తిరస్కరించిందని ఈ ప్రతినిధి తెలియజేశారు.

ఈ సమస్యను తర్కించడానికి మరొక సమావేశం జరపడానికిగాను, దేశా ఈ సమావేశంలో జరిగిన మినిట్స్‌ను రికార్డు చేయడానికిగాని పాకిస్తాన్ ప్రతినిధి వర్గం అంగీకరించక, నేడు లాహోర్ వెళ్ళిపోయిందని ఈ ప్రతినిధి పేర్కొన్నాడు.

ఉభయ ప్రతినిధివర్గాలు సంయుక్తంగా జరిపిన చర్చల మినిట్స్‌ను రికార్డు చేయటం సాంకేతిక నిపుణుల స్థాయిలో జరిగే సంయుక్త సమావేశాలలో అంతర్భాగమే కాక ప్రధాన సైన్యభాగమని భారత సర్వే జనరల్ తెలియజేయగా, మినిట్స్‌ను రికార్డు చేయడానికి పాక్ సర్వేయర్ జనరల్ ఈ నెల 8 న అంగీకరించి 9వ తేదీన తిరస్కరించారని ఈ ప్రతినిధివివరించారు.

వివాద ప్రాంతం దాదాపు రెండు తరపున సైన్యాలు సంరక్షించి వున్నట్లు తెలిస్తోంది.

సోవియట్ సైనిక బలాల సంఖ్య

మరింత తగ్గింపుకు నిర్ణయం జరిగినట్లు పొనమరోవ్ ప్రకటన

మాస్కో, జనవరి 11

సోవియట్ యూనియన్ తన సైనిక బలాల సంఖ్యను మరింత తగ్గించడానికి నిర్ణయించినట్లు సోవియట్ కమ్యూనిస్టు పార్టీ ప్రముఖ సిద్ధాంత వేత్త బోరిస్ పొనమరోవ్ ప్రకటించారు.

స్వీడన్ లో కమ్యూనిస్టుపార్టీ మహాసభలో పొనమరోవ్ చేసిన ప్రసంగాన్ని 'ప్రావ్దా' ప్రచురించింది.

ఆ సంఖ్య తగ్గింపు మేరకు 1964 సైనిక బడ్జెటులో కోత వుంటుందని ఆయన అన్నారు.

గత డిసెంబరు 16 న చేసిన ప్రకటనకు (1964 రక్షణ అర్థులో 4.8 శాతం కోత) అనుగుణంగా జరిగిన అధికార ప్రకటన చేయడం ఇదే మొదటిసారి.

నలుగురు విద్యార్థులచే నిరవధిక నిరశనవ్రతం

మైసూరు రాష్ట్ర విద్యార్థుల ఆందోళన

మైసూరు, జనవరి 10

ముగ్గురు విద్యార్థులు నేటి సాయంకాలం మైసూరు విద్యార్థుల కార్యాచరణ కమిటీ ఆదేశానుసారం నిరవధిక నిరశనవ్రతం ప్రారంభించారు.

ఈ విద్యార్థులలో యువరాజా కాలేజీ, మహారాజా కాలేజీ, పెయింట్ పిలోమెనా కాలేజీలకు చెందినవారు క్రాబోర్డు హోలుముందు ఈ నిరశనవ్రతం జరుగుతున్నది.

నేటి ఉదయం మహారాణి కళాశాలకుచెందిన ముగ్గురు బాలికలు, మానవ గంగోత్రికి చెందిన ఒకబాలిక 48 గంటల మరణశ వ్రతాన్ని ప్రారంభించారు. ఈ నిరశనవ్రతం మహారాణి కళాశాల ముందు జరుగుతున్నది. కాలేజి కాలాన పున్నది.

కాలాలలోను, హైస్కూళ్ళలోను కమ్మె చేస్తున్న విద్యార్థులు నేడు హాజరైనంపుల జరిపారు. జరిహరంగనుక జరిగింది.

ప్రభుత్వం తమ కోరికలను ఆమోదించే తరుణ ఏస్సస్థల తొడుగు కొనగూడదని కాలాల విద్యార్థులు నిర్ణయించి తున్నారు.

పాక్ సైనిక కేంద్రీకరణ

త్రిపుర సరిహద్దులో

అగర్తలా, జనవరి 11

త్రిపుర రాష్ట్రంలోని నజీరాయ్ సబ్ డివిజన్‌లోని పెన్నాపీ జిలాయా ముఖద్వారంవద్ద వివాద ప్రాంతానికి ఎదురుగా ఉన్న ప్రదేశంలో పాకిస్తాన్ సైనిక దళాలు భారీయెత్తున కేంద్రీకరించబడుతున్నాయని నేడిక్కడికి అందిన సమాచారంబట్టి తెలుస్తూ వుంది.

ఈ వివాద ప్రాంతంలో పాక్ సైనికులు ఎడతెగకుండా గస్తీ తిరుగుతున్నారనీ, భారతీయులకు చెందిన భూములను పాకిస్తానీయులకు నుంచి పెరుతున్నారనీ ఈ వార్తలు తెలియ జేస్తున్నాయి.

ఈ విషయమై, త్రిపుర జిల్లా మేజి

రేడియో

మంగళవారం, జనవరి 14
శక 1885 పుష్య 24

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం: 6-30 సుప్రభాతం; 6-35 వ్రతవార విశేషాలు, 6-40 అం. వా: 6-45 భక్తిరంజని; పురందరదాసు కృతులు; 6-53 సూక్తి ముక్తావళి; 7-00 తె. వా: 7-15 చతురంగం; 7-30 సితార్; 8-00 అం. వా: 8-15 దేశభక్తి గీతాలు; 8-30 ఎ. వి. యస్. కృష్ణారావు; 9-00 సమాప్తి.

మధ్యాహ్నం: 10-25 మ. రిలే. 12-30 కార్మికులకు, 1-00 వనితావాణి; 1-30 లలిత సంగీతం; 1-40 హిం. వా: 1-50 తె. వా: 2-00 లలిత సంగీతం; 2-10 క్రికెట్ కామెంటరీ; 3-15 సమాప్తి.

సాయంత్రం: 5-00 వనితావాణి; 6-00 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాం. వా: 6-15 నేటి విశేషం; 6-20 గ్రామస్థుల రేడియోగోష్ఠి, 7-00 తె. వా. 7-15 గ్రామస్థులకు; 7-30 సాహిత్యసంధిని; 7-45 రేడియో వార్తావాహిని; 8-00 పాండవస్వం; 8-30 లోకల ఉత్తరాలకు జవాబులు, 8-45 ఫిల్మ్ సంగీతం; 9-55 ప్రస్తుతాంశం; 9-0 అం. వా: 9-15 ఇండియా అండ్ ది డ్రామా; 9-23 విరామ సంగీతం; 9-45 ఎమ్. ఎస్. సుబ్బులక్ష్మి; 10-30 అం. వా: 10-35 సుబ్బులక్ష్మి; 11-00 వాతావరణ సూచన, సమాప్తి - జన గణ మన.

హైదరాబాద్ - ఎ

495.4 మీ (740 కిలోసై)

ఉదయం: 6-30 సుప్రభాతం. కార్యక్రమ వివరణ; 6-40 అం:వా: 6-45 భక్తిరంజని; 6-55 సూక్తి ముక్తావళి; 7-00 తె. వా: 7-15 ఈ మాసపుపాట; 7-20 సంగీతశిక్షణ(హిందీ); 7-30 సుగం సంగీత్; 7-45 బాగమండల; 8-00 అం. వా: 8-15 దేశభక్తి గీతాలు; 8-30 ఎ. వి. యస్. కృష్ణారావు; 9-00 సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికుల కార్యక్రమం; 1-00 వనితావాణి; 1-30 ఆర్. స్వామినాథన్; 1-40 హిం. వా: 1-50 తె. వా: 2-0 హైద. వి. వలె; 2-10 ఉ. వా: 2-20 హైద. వి. వలె; 2-30 సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాం. వా: 6-20 సుగంసంగీత్; 6-30 వగరవాణి; 7-00 తె.వా: 7-15 కన్నడ శ్రోతలకు; 7-30 హైదరాబాద్ వివలె; 7-45 రేడియోవార్తావాహిని; 8-00 మీరు కోరినపాటలు; 8-30 పరుచూరి - పురందరదాసు జీవితాన్ని చిత్రించు సంగీత రూపకం; 8-55 ప్రస్తుతాంశం; 9-0 అం. వా: 9-15 ఉ. వా: 0-30 ఫి. రిలే; 9-45 సంగీత కచేరీ. 10-30 అం. వా: 10-35 సంగీతకచేరీ - ఎమ్. ఎస్. సుబ్బులక్ష్మి; 11-00 వాతావరణ సూచన, సమాప్తి - జన గణ మన.

హైదరాబాద్ - బి

కడప

352.1 మీ (1190 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ (930-కిలోసై)

సాయంత్రం 6-00 నుండి రాత్రి 9-30 వరకు

89.42 మీ (3355 కిలోసై)
(హైదరాబాద్ మాత్రమే)

ఉదయం: 6.30 హై. ఎ. వలె; 7.45 సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

8-00 హై. ఎ. వలె; 9-00 సమాప్తి.

42.02 మీ (7140కిలోసై)

మధ్యాహ్నం: 12-30 హై. ఎ. వలె; 2-00 వాతావరణసూచన, ఆర్. స్వామినాథన్; 2-30 సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సాయంత్రం: 6-00 హై. ఎ. వలె; 6.20 గ్రామస్థుల రేడియోగోష్ఠి; 7-00 తె. వా: 7-15 గ్రామస్థులకు; 7-45 హై. ఎ. వలె; 8-15 ఇండియా అండ్ ది డ్రామా; 8-25 విరామ సంగీతం; 9-30 హై. ఎ. వలె; 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి - జన గణ మన.

మద్రాస్ - బి

211.3 మీ (1420 కిలోసై)
60.98 మీ (4920 కిలోసై)

ఉదయం: 6-40 అం. వా: 6-45 మంగళగానం; 7-00 తె. వా: 7-15 సంగీతమంజరి; 7-30 సు. ఎ. వలె; 8-00 అం. వా: 8-15 కవి అరంగం: కవికాగోష్ఠి. అర్థములు: ఎమ్. భక్తవత్సలం (మద్రాస్ రాష్ట్ర ముఖ్యమంత్రి); 9-15 సమాప్తి.

211.3 మీ (1420 కిలోసై)
41.90 మీ (7160 కిలోసై)

మధ్యాహ్నం: 12-00 కార్మికులకు; 12-30 సమాప్తి.

1-00 కరంబు: 1-30 అం. వా: 1.40 గీతమంజరి; 1-50 తె.వా: 2-00 సమాప్తి.

211.3 మీ (1420 కిలోసై)
60.98 మీ (4920 కిలోసై)

సాయంత్రం: 5-30 వాద్యాత్మక సంగీతం; 6-00 అం. వా: 6-05 మద్రాస్ ఎ వలె; 6-20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు. వాణిజ్య వార్తలు (ఆంగ్లం); 6-30 కార్యక్రమవివరణ-తమిళం; 6-35 జయసారంగ. కె. చంద్రనారాయణన్; 7-00 తె. వా: 7-15 వేణువు: నిలయ విద్వాంసుడు; 7 30 ప్రసంగం - తమిళం (తి. రి.); 7-45 ఎమ్. ఎమ్. దండపాణిదేశికర్; 8-50 వ్రస్తుతాంశం; 9-00 అం. వా: 9-15 ఇండియా అండ్ ది డ్రామా; 9-30 ఫి. రిలే; 9.45 సు. ఎ. వలె; 10-30 అం. వా: 10-35 సు. ఎ. వలె; సమాప్తి - జనగణ మన.

ఆల్జీరియాలో ప్రభుత్వ వ్యతిరేక కుట్ర

కనుగొన బడినట్లు అధ్యక్షుడు బెన్ బెల్లా ప్రకటన

ఆల్జీర్స్, జనవరి 11

ఆల్జీరియాలో తమ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన కుట్ర కనుగొన బడిందని, కుట్రదారులు విదేశాల సహాయం కోరారని ఆల్జీరియా అధ్యక్షుడు అహ్మద్ బెన్‌బెల్లా నే దిక్కడొక బహిరంగ సభలో ప్రకటించారు.

"తన విషయమై మాకు సహకారం అందింది. రాజకీయేతర్ల ముసా ఒకటి అధికారాన్ని హస్తగతం చేసుకోడానికి ఒక బోట చేరి. విదేశాల సహాయం కోరడానికి వెళ్ళినట్లుగా మా వద్ద సాక్ష్యాధారం ఉంది" అన్నారు బెల్లా.

కమిషన్లకు, వేజ్ బోర్డులకు గడువు నిర్ణయించాలి

ఉయ్యూరు కార్మికులసభలో శ్రీ జోశ్యభట్ల సూచన

ఉయ్యూరు, జనవరి 11

ఏ కమిషనును వేసినా, ఏ బోర్డునువేసినా వాటి ఒక నిర్దిష్ట కాలపరిధిలోపల తమ నివేదికలను అందించే విధంగా కార్మికవర్గం ఆందోళన చేయాల్సివుందని ఉయ్యూరు కార్మికదినోత్సవ సభలో ప్రసంగిస్తూ ఎ. వి. టి. యు. సి. కార్యదర్శి శ్రీ జోశ్యభట్ల సత్యనారాయణ సూచించారు.

ఎ.ఐ.టి.యు.సి. అదేశానుసారం తక్కెళ్ల ఫ్యాక్టరీ వర్కర్సు యూనియన్ ఆధ్వర్యాన నిన్న ఉయ్యూరులో శ్రీ కడియాల కోటేశ్వరరావుగారి అధ్యక్షతను జరిగింది.

ఈ సభలో ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కార్యదర్శి శ్రీజోశ్యభట్ల సత్యనారాయణగారు మాట్లాడుతూ దేశములోని అత్యధిక ప్రజలు దరలు పన్నుల పెరుగుదల వారంలో పడుతున్న బాధలు హెచ్చాయన్నారు. దేశములోని పంచదార; ఖ్యాంతు, నూనె, విదేశ వ్యాపారములను జాతీయంచేసి, వీటిపై వచ్చు కోటానుకోట్లలాభాల్ని ప్రభుత్వజాతానకు జమకడితే ప్రభుత్వ ఖర్చులకు, పరిశ్రమలకూ, ప్రణాళికలకూ కావలసి డబ్బుతో ప్రజలపై పన్నులు వేయనక్కరలేదన్నారు.

బోనస్ విషయం హడ్లాడుతూ, ప్రభుత్వం కమిషన్లను వేసినా, వేజ్‌బోర్డులను వేసినా, వేసిన 5, 6 సంవత్సరాలయినాగాని ఆ నివేదికలు ప్రకటించకపోవటం, ప్రకటించే రోజుకు ఆ నివేదికలు వర్కర్సుకు వ్యతిరేకమనే దాని పై ఆందోళన చేయవలసిన పరిస్థితులు రావటం సంభవిస్తున్న దన్నారు. ఏ కమిషన్ వేసినా ఏ వేజ్ బోర్డు వేసినా వేసిన రోజునుండీ 1 సంవత్సరంలోనే వారి నివేదికలు ప్రకటించాలనీ, సంవత్సరం వేసిన రోజునుండీ నివేదికలోని సౌకర్యాలు అమలులో పెట్టవల్సిన ప్రభుత్వ విధానం మారాలనీ, అందుకు తగిన ఆందోళన చేయాలనీ వర్కర్సుకూ, ప్రజలకూ విజ్ఞప్తి చేశారు.

తరువాత కొంపాటి, సమాజేశ తీర్మానాలు, పారాంశములచెప్పి ఉయ్యూరు ప్రాంతపు పేద ప్రజలందరూ కార్మిక సంఘం కార్యక్రమాన్ని బలపర్చి ఫిబ్రవరిలో చేయబోవు జనరల్ సమ్మెను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

తరువాత వర్కర్స్ యూనియన్ కార్యదర్శి శ్రీ పి. కృష్ణమూర్తి, యూనియన్ అధ్యక్షులు శ్రీ కడియాల కోటేశ్వరరావుగార్లు మాట్లాడుతూ, ఉయ్యూరు మిల్లు యజమాన్లు వర్కర్సుకు బోనస్సులూ, జీతాలు సక్రమంగా ఇవ్వటంలేదన్నారు. పి.ఎఫ్. టి. ధోరణుల ప్రకారం 1959-61 సంవత్సరాలలో 20లక్షల రూపాయలు మిగులులోవున్నదని అన్నారు. ఇందులో సభవారికి బోనస్సు 6 మాసాలు ఇవ్వాలన్న స్థానిక తీర్మానమునూ, బోనసుకమిషన్ ప్రకటనపైనా, దరలు పెడుగుదలపైనా, తరుపు సత్యం పెరుగుదలపైనా చేసిన తీర్మానాలనూ చదివి వినిపించారు. అవి ఆమోదింపబడ్డాయి.

ప్రజాశక్తినగర్‌లో సాహిత్యగోష్ఠి

13 వ తేదీ భోగిపండుగనాడు

విజయవాడ, జనవరి 12

రేపు సాయంకాలం 5 గంటలకు ప్రజాశక్తినగర్ యూత్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యాన సాహిత్యగోష్ఠి జరుగుతుంది. శ్రీ జి. వి. కృష్ణారావు ఎం. ఏ. పి. హెచ్. డి పునర్నిర్వహిస్తారు.

ఆంధ్రనాటక కళాపరిషత్ పోటీ దరఖాస్తు గడువు

గుడివాడ, జనవరి 10

అనంతపురంలో 1964 ఏ ప్రియల్‌లో జరుగనున్న ఆంధ్రనాటక కళాపరిషత్ 23 వ వార్షిక మహాసభల సందర్భంలో నాటిక, నాటక, "రాబోవు" ప్రత్యేక పాత్రాభినయముల పోటీ దరఖాస్తులు తీసుకొనుటకు గడువుఫిబ్రవరి 1 వ తేదీ వరకుపొడిగించబడినది. ఉత్తరప్రత్యుత్తరములు, దరఖాస్తులకు: కార్యస్థానం, గుడివాడ (కృష్ణాజిల్లా)కు వ్రాయవలయును.

సిద్ధాంతకార్యదర్శి, పసల సూర్యచంద్రరావు, గారు వ్రాస్తున్నారు.

అనేకచోట్ల బంగారు కంట్రోలుకు నిరసనగా హర్తాళ్

రాజమండ్రి, జనవరి 10

అఖిలభారత వెండి బంగారు వర్తక సంఘ ఆదేశానుసారం ప్రభుత్వం విధించిన బంగారు కంట్రోలుకు వ్యతిరేకంగా ప్రదర్శన జరిగింది, రాజమండ్రి సువర్ణ వర్తకసంఘం ఆధ్వర్యాన నిన్న బంగారు వర్తకులు సుమారు మూడు వందలమంది నల్లబ్యాడ్జీలు, జండాలు ధరించి రాజమండ్రిలో అసమ్మతి ప్రదర్శన జరిపి సబ్‌కలెక్టరుకు బంగారు కంట్రోలును రద్దుచేయవలసిందిగా కోరే మెమొరాండాన్ని సమర్పించారు.

అనంతరం స్వర్ణసౌధంలో శ్రీ మామిడి వెంకట్రాజాగారి అధ్యక్షతను బహిరంగసభ జరిపారు.

వాణిజ్యమండలి అధ్యక్షులు శ్రీ పంపన్ కుమార్ ఖరగ్ ప్రభృతు ప్రారంభిస్తూ బంగారు కంట్రోలు వల్ల దొంగవ్యాపారం, అధికార్ల లంచగొండితనం పరిఢవిల్లి మితిమీరి, చివరకు కొట్టి బంగారంపై పూర్తిగా కంట్రోలు ఎత్తివేయాలని కోరారు.

శ్రీయుతులు శ్రీకాళోజు సత్యనారాయణం, సుద్రగడ సూర్యారావు, కపిరెడ్డి సోమరాజు, మురళీధర రాంకుమార్, గంటా వీర్రాజు ప్రభృతులు దట్టం పల్లి కలిగిన లోపాలు వివరించి, వెంటనే దట్టాన్ని రద్దు చేయాలన్నారు.

అనంతరం కంట్రోల్సు రద్దును కోరుతూ తీర్మానం చేశారు.

గుంటూరులో హర్తాళ్; పూరేగింపు

గుంటూరులో బంగారుకొట్లకు 9 వ తేదీన ఒక్కొక్క నల్లజెండా చొప్పున వెండి బంగారు వర్తక సంఘ సభ్యులు అందరు ఎగురవేశారు. మధ్యాహ్నం 3 గంటలనుండి గుంటూరు నరాలు బజారునుండి నల్లజెండాలతో బ్రహ్మాండమైన పూరేగింపు జరిగింది. గుంటూరు జిల్లా కార్యదర్శి ఆనేకుల వెళ్ళి బంగారు కంట్రోలు ఆర్డరును రద్దుచేయాలని వచనాన్ని మెమొరాండమును జిల్లాకలెక్టరుకు సమర్పించారు. సాయంత్రం గుంటూరు స్వరాజ్య మైదానములో శ్రీ నరిశెట్టి వెంకట లక్ష్మీనరసింహారావు మంతులగారి అధ్యక్షతను గొప్పబహిరంగసభ జరిగింది. శ్రీ జూపూడి యజ్ఞనారాయణ, శ్రీ వేమూలపల్లి శ్రీకృష్ణ (ఎం.ఎల్.ఏ.) శ్రీ పి. రాఘవరావు గార్లు ఉపన్యసించారు.

ఉయ్యూరునుండి తంతి

బంగారు కంట్రోలు తీసివేయవలసినదిగా కోరుతూ ఉయ్యూరు వర్తకసంఘమువారు ఏకగ్రీవముగా తీర్మానము చేసి భారతప్రధాని, భారత ప్రధానికి, భారత ఆర్థికమంత్రికి టెలిగ్రాములు పంపించారు.

తాడిపత్రిలో

అనంతపురంజిల్లా తాడిపత్రిలో బంగారు ఆంక్షలు మొత్తము మూసివేసి, నల్లజెండాలు కట్టారు. ఆ తర్వాత పూరేగింపు జరిగింది. శ్రీ కె. వెంకటరావుగారి నాయకత్వాన తహశీలుదారుకు మెమొరాండమునుఅందజేశారు. సాయంత్రము జరిగిన సభలో కంట్రోల్సు రద్దు కోసుతూ తీర్మానించారు.

కంకిపాడులో

బంగారు కంట్రోలును తొలగించవలసిందిగా 9 వ తేదీన కంకిపాడులో వున్న వెండి బంగారు ఆంగళ్ళపాడు హర్తాళ్ జరిపినారు.

తెలుగు సాహిత్యంలో కవితాస్థాయి పతనం

శ్రీ అపంత్ససోమసుందర్ విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 11

"ఇటీవలికాలంలో తెలుగు సాహిత్యంలో కవితాస్థాయి పడిపోయింది. రచయితలు ఇప్పటికైనా తమ ఆలోచనాధోరణులను, దృక్పథాల్ని పునరాలోచించుకోవటం అవసరం. రచయిత ఒకరి అదేశంకోసం, ప్రియ అభినివేశంతో రచన చేయరాదనినప్పుడే సాహిత్యం విలువను సంతరించుకొంటుంది." అంటూ సర్వపాహితీ సమితి కార్యాలయంలో 9వ తేదీన జరిగిన గోష్ఠిలో శ్రీ ఎ. సోమసుందర్ ప్రసంగించారు. తెలుగు కవితారంగంలో ప్రత్యక్షమవుతున్న వివిధ ధోరణులను వివరిస్తూ, ఆయన యువ రచయితలు ఉత్తేజనాత్మకమైన రచనలు చేయాలన్నారు.

సభకు శ్రీ పోతుహూది పాండురంగారావు అధ్యక్షత వహించారు. వారు తమ ప్రసంగంలో శ్రీ సోమసుందర్ తెలుగు సాహిత్యరంగానికి చేసిన సేవను ఉద్గరించారు. ఉపన్యాసకులకు అభివందనలు తెలిపారు.

తిరుపతి నగరంలో బియ్యానికి కటకట

తిరుపతి, జనవరి 11

తిరుపతియందు మద్రాసు రేషనింగు చట్టం బియ్యం రు 1-50 న. పై., హోటలు రు 1-25 న. పై., ఉప్పుడు బియ్యం రు 1-25 న.పై. ప్రస్తుతం అమ్ముతున్నాయి. గత నెలలోకంటే ప్రతి రకమునకు 25 నుంచి 30 న. పై. ధరలు పెరిగినాయి. త్వరలో చౌక బియ్యపు అంగళ్ళు తెరవనున్నట్లు ప్రభుత్వం ప్రకటించినా యిప్పటివరకు ఒక్క చౌక ధాన్యపు ప్రజా పెరుగుతున్న ధరలకు బియ్యం కొనలేక చాల యిబ్బందులు పడుతున్నారు.

బియ్యం, సూతరు వర్తకాలలో కొత్తవారుకూడి వ్యాపారులు అమ్ముతున్నారు. అవి చాలినంతగా దొరుకుటలేదు. దేవస్థానపు కోఆపరేటివ్ స్టోర్సువారు దేవస్థానపు వుద్యోగులకు యితర ప్రజలకు యిస్తున్నప్పటికీ అస్తోవ్యలో కూడ గత వారంగా సరుకు లేదు. (వి. వి.)

సోవియట్ రష్యాలో సుఖమయ జీవనం

సీతారాంపురం సభలో శ్రీ రాజగోపాలరావుప్రసంగం

విజయవాడ, జనవరి 12

"సోవియట్ సహకారాన్ని ఎప్పటికప్పుడు కొనసాగిస్తూ, కమ్యూనిస్టు సమాజ నిర్మాణానికి బాటలు దిద్దుకుంటూ నిత్య కళ్యాణం - పచ్చతోరణంగా సోవియట్ రష్యా దినదినాభివృద్ధి చెందుతూంది. మన దేశంలో రోజురోజూ ధరలు - పన్నులు పెరుగుతుంటే, అక్కడ అరోజురోజు అవి తగ్గుతున్నాయి. దేశములో గాలిదిన పనిలేని వాళ్లు, ఇల్లు లేనివాళ్ళు, తిండిలేని వాళ్ళు, చదువులేని వాళ్ళు, అరుకున్నవాళ్ళు మచ్చుకుకూడా కనపడియే" అని ఇటీవల సోవియట్‌రష్యాలో పర్యటించివచ్చిన విజయాంధ్ర ప్రధాన సంపాదకులు శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు నిన్నరాత్రిఇక్కడ సీతారాంపురం బహిరంగసభలో ఉపన్యసించారు.

నేతాజీ యువజన సంఘంవారి ఆధ్వర్యాన ఈ సభ జరిగింది. సభకుముందు అల్పాహారం విందు ఏర్పాటు చేయబడింది.

శ్రీ పసుపులేటి నాగేశ్వరరావు సభకు అధ్యక్షత వహించారు. పట్టణ కమ్యూనిస్టు నాయకులు శ్రీ టి. వెంకటేశ్వరరావు, మున్సిపల్ ప్రతిపక్ష నాయకులు శ్రీ పొన్నం వీరరాఘవయ్య ఎ.ఎ.ఇ.యల్, స్థానిక మున్సిపల్ కౌన్సిలరు, యువజన నాయకులు శ్రీ పి. శివప్పా అప్పారావు, శ్రీ వీరమాచనేని రంగారావుగార్లు సభలో ఉపన్యసించారు.

సభ ప్రారంభించేముందు స్థానిక విద్యాలయానికి చెందిన బాలికలు ముద్దుగానూ, ముద్దుబుగానూ ఉండే సంగీత-నృత్య ప్రదర్శనలు చేశారు. సభానంతరం జానియర్ నాజర్ దళంవారు 'బాబ్రియిద్దం' జుర్రకథచెప్పారు.

కోదాడులో పశు ప్రదర్శన

కోదాడు, జనవరి 11

ఈనెల 16 నుంచి 19 వరకూ కోదాడు నందాయతి సమితి ఆధ్వర్యంలో ఉన్నత పాడిరాల ఆవరణలో సాంస్కృతికోత్సవాలు,అటల పోటీలు, పశుప్రదర్శన జరుగుతాయి.

ఆంధ్రప్రదేశ్ బాడ్‌మింటన్ పోటీలు గుంటూరులో 30 వ తేదీనుండి ప్రారంభం

గుంటూరు, జనవరి 11

4 వ ఆంధ్రప్రదేశ్ బాడ్‌మింటన్ పోటీలు స్థానిక శ్రీ వెంకటేశ్వర క్లబ్‌లో ఈ నెల 30 వ తేదీనుండి ప్రారంభింపబడును. ఈ పోటీలలో ఆంధ్రప్రదేశ్‌లోని క్లబ్స్, కాలేజీలు, స్కూల్సు మరియు పైన్సేటు సంస్థలన్నీ యీ పాల్గొనవచ్చు. ఈ అటల పోటీలు మాజేటి గురవయ్య హైస్కూలు గ్రౌండ్సులో నిర్వహింపబడును. పోటీలలో పాల్గొనువారు దరఖాస్తులు పెట్టుకొనుటకు ఆఖరుతేదీ 31-1-64 - డ్రా తేదీ 23-1-64. ఇతర ఆటగాండ్రకు వసతి సౌకర్యములు చూపింపబడును. పూర్తి వివరములకు: జి. రామారావు, ఆరంబర్ పేట, 10 వ లైను - గుంటూరు-3 కో సంప్రదించవలెను.

ఆంధ్రప్రదేశ్ బాడ్‌మింటన్ పోటీలు

ఈనెల 30 వ తేదీనుండి గుంటూరులో ప్రారంభం

గుంటూరు, జనవరి 12

నాలుగవ ఆంధ్రప్రదేశ్ బాడ్‌మింటన్ పోటీలు ఈనెల 30 వ తేదీనుండి గుంటూరులో ప్రారంభమౌతాయి. పోటీలో పాల్గొనదలచిన వారు తమ దరఖాస్తులను పంపుకొనవానికి తుది గడువు ఈ నెల 21 వ తేదీ.

కాంబోడియాకు సోవియట్ నౌకల ఆగమనం

స్నోమ్‌పెన్, జనవరి 11

తూర్పు ఆసియా వ్యవహారాలపై కాంబోడియా దేశాధిపతి నరోదమ్ సిహనౌక్ తో సంభాషణలు జరిపేందుకు ఇండోనీషియా అధ్యక్షుడు సోకర్నో నేడిక్కడకు వచ్చారు.

కాంబోడియా తటస్థతపై జరిగే సమావేశం జకార్తాలో జనవరి వలసిందిగా సోకర్నో కోరారని సిహనౌక్ ప్రకటించాడు. ఆ సభకు హాజరయ్యేందుకు బ్రిటన్ అంగీకరించింది.

ఇప్పటి వైనాపై జెనీవా సమావేశపు మరొక సహాధ్యక్షులైన సోవియట్ యూనియన్ తన అంగీకారం తెలిపిన తరువాత బ్రిటన్ కూడ ఈ సభకు హాజరయ్యేందుకు తన సమ్మతి తెలపటంతో సమస్య పరిష్కారాన్ని ఇది మరింత సుగమం చేసిందని సిహనౌక్ తెలియ చెప్పారు.

సోకర్నోను ఆహ్వానిస్తూ విమానాశ్రయంలో సిహనౌక్ ఇలా ప్రసంగించారు.

"సయామీస్ విధానదాసినుండి స్వేచ్ఛతో జరిగే సూతన పోరాట ప్రారంభదశలో అధ్యక్షుడు సోకర్నో ఈ దేశాన్ని సందర్శించడం మాకు చాల సంతోషంగా ఉన్నది."

పారిశ్రామిక ప్రదర్శనం

హైదరాబాద్‌లో నిన్న ప్రారంభమైన అఖిలభారత పారిశ్రామిక వస్తు ప్రదర్శనం చుట్టూ జాయ్ - రైడ్ ట్రైన్ వత్తిళ్ళ విలేకరులను తిప్పి ప్రచారణ కమిటీ ప్రదర్శన విశేషాలు చూపించారు.

ఈ ఏడాది నిర్మించుకున్న దుకాణాలు ఎక్కువగా మొత్తం 13 వందలున్నాయి. దేశం అంతటా నివిధ పరిశ్రమల వుత్పత్తులు అందులో ప్రదర్శింపబడుతున్నాయి.

చీపురుపల్లి, డొంకినవలస మిల్లుల్లో దొంగలెక్కలపట్టివేత

కమ్మర్షియల్ అధికారుల కృషి

విజయనగరం, జనవరి 11

కాకినాడ స్పెషల్ కమ్మర్షియల్ టాక్సు ఆఫీసరు శ్రీ జి. ఎబ్రాహాం, చీపురుపల్లిలోని బియ్యం, కనగనూనె మిల్లులపై దాడి చేసి, వాదాపు 10 లక్షల రూపాయల వ్యాపారానికి సంబంధించిన కాతా పుస్తకాలను పట్టుకున్నారు. దీని ప్రకారం 20 వేల రూపాయల అమ్మకం పన్ను కట్టవలసి వుంటుంది. ఈ మిల్లు యజమాన్లు అక్కొంటుల్ని క్రింద దొంగ లెక్కలను కూడా తయారుచేస్తూవుంది.

డొంకిన వలసలోని నాథూరామ్ మహేశ్వరి మిల్లులో నలభై రూపాయలమేరకు దాచివేసిన అక్కొంటుల్సు కూడా పట్టుకొన్నారు.

దానిపై, అధికారి న్యాయంగా ఉద్యోగ ధర్మాన్ని నిర్వహించడానికి వ్యతిరేకంగా స్థానిక వాణిజ్య సంస్థ ఆందోళన చేస్తూవుంది.

ఈ అధికారి నిరసనలోగా ప్రవర్తిస్తున్నాడంటూ, ఈ వ్యాపారులు ముఖ్యమంత్రికీ, గవర్నరుకూ విడిపత్రు పెట్టారు. ఈ వాణిజ్య సంస్థ నడుపుతున్న బాలుర్తికలో ఈ అధికారి భయోత్పాతం కలిగించే విధంగా ప్రవర్తిస్తున్నారని వాస్తవ విరుద్ధమైన సంపాదకీయ వ్యాఖ్యలను ప్రచురిస్తున్నారు. (వి. వి.)

హైద్రాబాద్ తెలుగు రచయితల సదస్సు

సంక్రాంతినాడు వై. ఎం. సి. ఏ. హాలులో

హైద్రాబాద్, జనవరి 11

నారాయణగూడ (హైద్రాబాద్) వై. ఎం. సి. ఏ. హాలులో జనవరి 14 సాయంకాలం 6-30 గంటలకు తెలుగు సాహిత్యకారుల సదస్సు జరుగుతుంది. ఆంధ్ర సాహిత్య అకాడమీ కార్యకలాపాలనుగురించి, చర్చించి దానిని దక్కనరలో మార్గాలు సూచించడానికై ఈ సభ జరుగుతూంది.

మద్యపాన నిషేధ విధానంపై కాంగ్రెస్ అధిష్ఠానవర్గం

మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ వివరణ

పూణా, జనవరి 11

మద్యపాన నిషేధ విధానంలో రాష్ట్ర ప్రభుత్వం చేసిన సవరింపులను కాంగ్రెస్ అధిష్ఠాన వర్గం తిరస్కరించలేదని. కొన్ని మార్పుల విషయంలో అదేశాలను నిలిపి వుంచమని మాత్రమే కోరారని మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ నేడిక్కడ చెప్పారు.

అధిష్ఠాన వర్గం చేసిన సూచనను తాను అంగీకరించానని కూడా ఆయన తెలియజేశారు.

మద్యపాన నిషేధం నుండి 3.5 శాతంగాని లేదా అంతకు తక్కువగాని సారాయం కలిగివున్న మత్తు పానీయాలను మినహాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేసిన నిర్ణయం మద్యపాన నిషేధం విధానం నుండి దాగా వైదొలగుచేసినని అధిష్ఠాన వర్గం భావించిందని. ఈకేబండ్ కమిటీ నివేదిక దృష్ట్యా కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఈ నిర్ణయాన్ని పరిశీలించ దలచిందని శ్రీ నాయక్ తెలియజేశారు.

మద్యపాన నిషేధ విధాన సమస్యపై ఈకేబండ్ కమిటీ నివేదిక ప్రకటించబడేవరకు ఆగవలసిందిగా అధిష్ఠానవర్గం కోరిందని. ఈ సమస్యపై దేశం అంతటికీ వర్తించేలా కేంద్రం ఒక నిర్ణయం చేయదలచిందని శ్రీ నాయక్ తెలియజేశారు.

మద్యపాన నిషేధ విధానంలో చేయబడిన సవరింపులను అమలుజరిపే విషయంలో ఏప్రిల్ 1 వరకు తాము వేచివుండదలచలేదని కూడా ఆయన అన్నారు.

సంక్రాంతి పండుగకై రోడ్డు ట్రాన్స్‌పోర్టు బస్సుల తగ్గింపు

విజయవాడ, జనవరి 11

సంక్రాంతి పండుగల మూలంగా ఈ నెల 15, 16 తేదీలలో ఆర్. టి. సి. బస్సు సర్వీసులు తగ్గించవలసి వస్తుందనే నోటీసులు వివరాలు ఆయా డిపోల సూపర్వైజర్లనుంచి తెలుసుకోవచ్చునని ఆర్. టి. సి. రీజినల్ కంట్రోలర్ ఆఫీసు ప్రకటించింది.

తిరుపతిలో త్యాగరాజోత్సవాలు; సంగీత సమ్మేళనం

తిరుపతి, జనవరి 10

తిరుపతి కళ్యాణకట్ట ఎదురుగా పంచదారా జమా న్యాస శ్రీ త్యాగరాజోత్సవాలు జనవరి 3 మొదలు 9వ తేదీ వరకు తిరుపతిలో చాల వైభవముగ జరుపబడ్డాయి. నాదస్వర విద్వాంసులు శ్రీ మి. యస్. భాగవతుల సుబ్రహ్మణ్యం (మద్రాసు), జనవ్ షేక్ దినమోలాసాహెబ్; శ్రీ కె. ఆర్. సుబ్రహ్మణ్యం (రామనాథపురం); హరికథా భాగవతారులు కుమారి భాగవతుల సువర్చల (పీరాల), శ్రీ పండితారాధ్యుల సాంబమూర్తి, శ్రీమతి అలపాటి సుశీలారాణి చౌదరి, గాత్ర విద్వాంసులు: శ్రీ కె.సి. వైద్యనాథన్ (పాలక్కాడు), శ్రీమతి రాధా-జయలక్ష్మి (మద్రాసు), శ్రీ మతి యం. జి. సుబ్బరామన్ (బెంగుళూరు), శ్రీమతి పి. వి. రాజేశ్వరి (కుంభకోణం), శ్రీ జి. దేశికన్ (సేలం), శ్రీ యస్. కె. కృష్ణమూర్తి (తిరుత్తని), శ్రీ చిట్రాపు సుబ్రహ్మణ్యంపిళ్లై, శ్రీ వి.మునిదాసు (తిరుపతి), శ్రీమతి సి.వి. కౌసల్య, శ్రీమతి సి. మునిరత్నమ్మ (తిరుపతి), డోలు విద్వాంసులు శ్రీ ఎస్. రాజగోపాల్‌పిళ్లై (మన్నార్‌గుడి), శ్రీ ఎ. ఆర్. సుబ్రమణ్యం (వలయపట్టి) పసైర వాద్యములు పుత్సవాలలో పాల్గొన్నారు.

విజయవాడలో పంచదార పంపకం

విజయవాడ, జనవరి 11

నేటినుండి 20 వ తేదీవరకు పంచదార కార్డులపై సభ్యుల సంఖ్యలోనిమిత్తం చేసుకుంటూ రెండుకిలోల పంచదార యిస్తారని తహశీల్దారు ప్రకటించారు. కిలో పంచదార తక రూపాయి ఇరవై రెండు నయాపైసలు.

విజయనగరం, శ్రీ సతీష్ మిల్లులో శ్రీ గోకవరపు రామలింగం ధాంబర్ ఆఫ్ కామర్సు (కార్యదర్శి)గారి వద్ద10 దాన్యంధిస్తాలుకిట్టులు లేనందువలన, శ్రీ డి. సుబ్బరాజు (ఎస్.టి.టి.సి.) గారు పట్టుకుని సీలుచేసినారు.

డాక్టరుగా నుండండి



ఇంటిమీద పోస్టు ద్వారా హోమియో చదివి గవర్నమెంటు రిజిస్టర్డు కాలేజి డిప్లొమాపొందండి. ప్రాస్పెక్టస్ ఉచితము.

వివరములకు:

INDIAN HOMOEOPATHIC COLLEGE (VAV)
JULLUNDUR CITY.

"ఏమిటీ? రోజుల్నీ సర్దేసేసి పిచ్చెక్కిన... పోయిన సంక్రాంతికి కొన్న బట్టలు యింత త్రొక్కుతూ వుండడమా? ఆశ్చర్యంగా వుందే? ఎక్కడ కొన్నావ్?

ఇవి 'మోహన్ మా కంపెనీ'లో కొన్నాను. వీటిపేరే STUDENT అంటే మనలాంటి వాళ్ళకోసం తయారయ్యాయన్నమాట? నువ్వు కొనుక్కోవాలనుకుంటున్నావా? అయితే ఇది అడ్రసు:

మోహన్ మా కంపెనీ గాంధీనగరం
విజయవాడ - 3

వేలం నోటీసు

ఒక హార్స్ అయిల్ ఇంజను R. C. A. టైపు 5/8 B. H. P. R. P. M. 700, తామాపంపు, పైపులతోసహా 4-3-64 వ నూజివీడులో బహిరంగ వేలములో అమ్మబడును. పాటుకుముందు రు. 100/- ఎర్నెస్టు మనీ